వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 30 జూలై 2024



రాయచోటిలో పోలీసు గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి ప్రవీణ్

## షార్ట్ సర్క్యూట్‌తో సూపర్ మార్కెట్ దగ్ధం రూ.20లక్షలు నష్టం

రాజంపేట, జులై29, ప్రభాతవవార్త :



మండల కేంద్రమైన ఓబుల వవారి పల్లె పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న యంయస్ఆర్ సూపర్ మార్మెట్‌లో సోమవవారం తెల్లవవారుజామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగి షాపు దగ్ధం అయింది. దీంతో మార్కెల్‌లో ఉన్న సామానులు అన్నీ పూర్తిగా కాలిపోయూయి. దీంతో సుమారు రూ.20లక్షలకు పైగా నష్టం వాటిల్లింది. యజమాని సురేంద్రరెడ్డి కథనం మేరకు సోమవారం తెల్లవారుజామున విద్యుత్ సరఫరి నిలిచిపోయిందన్నారు. ఆ సమయంలో ఇన్‌వర్టర్ కనెక్షన్స్ షార్ట్ సర్క్యూంట్ జరిగి ఈ ప్రమాదం సంభవించిందన్నారు. కౌంటర్లో రూ.2.5లక్షల నగదు, ఇతరులకు అప్పులిచ్చిన బాండు పేపర్లు, అప్పుల ఖాతా పట్టిక పూర్తిగా కాలిపోయిందని రూ.20లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని అన్నారు. ఆ సమయంలో పైరింజన్ వచ్చి మంటలను ఆర్పివేసిందని తెలిపారు.

# సబ్‌కలెక్టరేట్ అగ్నిఘటనపై ముమ్మరంగా దర్యాప్తు

- ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్ సస్పెండ్
- వైకాపా నాయకుల ఇళ్ల సోదాలతో బిగుస్తున్న ఉచ్చు
- మదనపల్లెలో ఘటనను పరిశీలించిన డిఐజి ప్రవీణ్

మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :

మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనలో దస్త్రాల దహన కేసుకు సంబంధించి గత వారం రోజులుగా సిఐడి పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు ఎంఎస్.మురళి, హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతం తేజలను ప్రభుత్వం సస్పెండ్‌చేస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈమేరకు ప్రభుత్వ రెవెన్యూ చీఫ్ సెక్రటరీ ఆర్ పి.సిసోడియా సస్పెండ్ ఉత్తర్వులు అందజేశారు. ఇప్పటికే ఈ అగ్నిఘటనకు సంబంధించి వన్‌టౌన్ సిఐ వల్లీబాషాను విఆర్‌కు పంపి, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో దగ్ధమైన రెవెన్యూ రికార్డులు, డాక్యుమెంట్ల వివరాలు, అగ్నిప్రమాద సంఘటనకు సంబంధించి ఘటన రోజే డిజిపి ద్వారకనాథ్ తిరుమలరావు, సిఐడి చీఫ్ రవిశంకర్ అయిన్నర్, ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ ఆర్‌పి.సిసోడియా, అగ్నిమాపకశాఖ డైరెక్టర్ వెంకటరమణలు మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌కు విచ్చేసి ప్రమాద సంఘటనా స్థలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి విచారణ చేపట్టిన విషయం తెలిసిందే. వారం రోజుల తరువాత ఈ ప్రమాదానికి కారకులుగా పేర్కొంటున్న ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగింది. ఓ వైపు ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచర వర్గం, వైకాపా నేతల ఇళ్ళల్లో పోలీసులు గత నాలుగు రోజులుగా సోదాలు చేస్తున్నారు. మంత్రి అనుచరునిగా పేర్కొంటున్న రైస్‌మిల్ మాధవరెడ్డి, పిఏ శశికాంత్, మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా, మున్సిపల్ వైస్‌ఛైర్మెన్ జింకా వెంకటాచలపతి, సర్పంచ్ భర్త అక్కులప్ప, తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి ఇళ్ళల్లో సోదాలు నిర్వహించి కీలకమైన డాక్యుమెంట్లును కూడా పోలీసులు స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈకేసులో క్యూ లభిస్తే వైకాపా నేతలకు ఉచ్చు బిగిస్తుందని ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలోనే మదనపల్లె సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదం సంచలనం రేపింది. స్వయాన ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు స్పందించి ఈ ఘటనపై నిగ్గు తేల్చాలని ఆదేశాలు జారీ చేశారు. తప్పు చేసిన వారు ఎంతటివారైనా ఉపేక్షించవద్దంటూ ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది.



భూ బాధితులు కూడా సబ్‌కలెక్టరేట్‌లోని అధికారులకు ఫిర్యాదులు చేసుకోవడం జరుగుతోంది. ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ కూడా భూ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి న్యాయం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ముఖ్యంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరవర్గంపై ఆరోపణలు ఎక్కువగా వస్తున్నాయి. త్వరలోనే ఈ ఘటనకు సంబంధించిన కీలకమైన వ్యక్తులను అదుపులోకి తీసుకొని అరెస్టు చేయనున్నట్లు విశ్వసనయీ సమచారం. సస్పెండ్‌కు గురైన ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌న కూడా అరెస్టు చేయనున్నట్లు తెలిసింది. సబ్‌కలెక్టరేట్ అగ్ని ఘటనకు సంబంధించి కర్నూల్ రేయింజ్ డిఐజి కొయా ప్రవీణ్, జిల్లా ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడులు మదనపల్లెకు విచ్చేసి ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఈ ఘటనకు కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని మదనపల్లె డిఎస్‌పి కార్యాలయంలో విచారించి దర్యాప్తు చేపట్టారు.



ఆర్డీఓ మురళి



ఆర్డీఓ హరిప్రసాద్



సీనియర్ అసిస్టెంట్ గౌతం

### సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో ఫైళ్ళ దహనం

# కేసు దర్యాప్తు వేగవంతం

- 15 బృందాలతో కొనసాగుతున్న విచారణ
- 52 మంది అనుమానితులుగా గుర్తింపు
- పలువురి ఇళ్లల్లో విలువైన డాక్యుమెంటు స్వాధీనం
- మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషాపై కేసు నమోదు
- కర్నూల్ రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్



మదనపల్లెక్రైం, జులై 29 ప్రభాతవార్త :

మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో జరిగిన అగ్నిప్రమాద ఘటన కేసు దర్యాప్తు వేగవంతంగా చేస్తున్నట్లు కర్నూల్ రేంజ్ డిఐజి కోయా ప్రవీణ్ తెలిపారు. సోమవారం మదనపల్లెకు విచ్చేసిన ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 21న మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం చోటు చేసుకొని పలు విలువైన దస్త్రాలు కాలిపోవడం జరిగిందన్నారు. కుట్రకోణంతో జరిగిన సంఘటనగా గుర్తించి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. దీనికి సంబంధించి 52మందిని అనుమానితులగా గుర్తించామన్నారు. వారిలో ఇప్పటికే 15మందిని విచారణ చేశామన్నారు. ఈ కేసులో కీలక అనుమానితునిగా ఉన్న రైస్‌మిల్ మాధవరెడ్డి పరారీలో ఉన్నారు. మాధవరెడ్డి ఇంటిలో సోదాలు నిర్వహించే సమయంలో 500లకు పైగా దస్త్రాలు లభ్యమయ్యాయన్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నవాజ్‌బాషా ఇంటి సోదా సమయంలో ఉండకూడని కొన్ని దస్త్రాలు లభ్యం అయ్యాయని ఇందుకు సంబంధించి అతనిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ కేసులో 15మంది బృందాలతో ముమ్మర దర్యాప్తు కొనసాగుతుందని తెలిపారు. అగ్నిప్రమాదానికి సంబంధించిన అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఉన్న సిసి ఫుటేజ్‌లను సేకరించామని వాటిని సాంకేతిక నిపుణుల ద్వారా పరిశీలన జరుగుతోందన్నారు. సంఘటనా ప్రదేశంలో దొరికిన సగం కాలని ఫైల్స్, బూడిదను, ఎఫ్ఎస్ఎల్ ల్యాబ్‌కు పంపడం జరిగిందన్నారు. ఈ ల్యాబ్ రిపోర్టు మరో పదిరోజుల్లో రావచ్చునన్నారు. ఈ కేసుకు సంబంధించి ఇప్పటి వరకు ఎవరిని అరెస్టు చేయలేదని డిఐజి తెలిపారు. హైదరాబాద్‌లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిఏ శశికాంత్, తుకారం ఇళ్ళల్లో కూడా కీలకమైన దస్త్రాలు లభ్యం అయినట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి సకాలంలో సమాచారం ఇవ్వని వన్‌టౌన్ సిఐ వల్లీబాషాను విఆర్‌కు తరలించామని, అలాగే ఇద్దరి కానిస్టేబుల్స్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. డిఐజి వెంట ఎస్‌పి విద్యాసాగర్‌నాయుడు, అడిషనల్ ఎస్‌పి రాజకుమార్, డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి, సిఐలు తదితరులు ఉన్నారు.

### వరద జలాలతో...

# తాగునీటి ప్రాజెక్టులన్నింటిని పూర్తిస్థాయిలో నింపండి

తక్షణమే మరమ్మత్తులకు 20కోట్లు మంజూరుకు ప్రతిపాదనలు.... జిల్లా మంత్రులు ఎన్ఎండి ఫరూక్, బీసీ జనార్ధన్ రెడ్డిలు








ప్రొద్దుటూరు, జూలై 29, ప్రభాతవార్త:

కృష్ణా, తుంగభద్ర నదుల నుండి వచ్చే వరద జలాలను పూర్తిస్థాయిలో వినియోగించుకునే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు భవణములు, మౌళిక వసతుల సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రివర్యులు బిసి జనార్ధన్ రెడ్డిలు జల వనరుల ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం నంద్యాల కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా నీటిపారుదల సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, రోడ్లు, భవణాలు, మౌళిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి, డోన్, పాణ్యం, అత్మకూరు, నందికొట్కూరు శాసనసభ్యులు జయసూర్య ప్రకాష్ రెడ్డి, గౌరు చరిత, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, కడప జిల్లా ప్రొద్దుటూరు ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, నంద్యాల జాయింట్ కలెక్టర్ స.విష్ణుచరణ్, కడప జేసి అధితి సింగ్, నంద్యాల సాగునీటి సంఘాల నాయకులు, రైతులు, జిల్లా అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ కృష్ణా, తుంగభద్ర నదుల నుండి బారీ ఎత్తున వరద ప్రవాహాలు కొనసాగుతున్న నేపధ్యంలో జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్ని నీటితో నింపేందుకు జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులన్ని నీటితో నింపేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులు ఆదేశించారు. శ్రీశైల జలాశయ వెనుక జలాలను సమర్ధవంతంగా వినియోగించుకునేందుకు తెలుగుగంగ, ఎస్ఆర్బిసి, కేసీ కాలువ, హెచ్ఎన్ఎస్ఎస్, చిన్న నీటి వనరులు, తదితర ప్రాజెక్టులు నిర్దేశించిన సామర్ధ్యంతో ప్రవహించేందుకు తక్షణ మరమ్మత్తులకు అత్యవసరమైన నిధుల కేటాయింపు ప్రతిపాదనలను ఇవ్వాలని జలవనరుల శాఖ అధికారులకు ఆదేశించారు. కాలువల ద్వారా నీటి ప్రవాహాలకు కావలసిన అనుమతులను ప్రభుత్వం నుండి వెంటనే ఇప్పింజేందుకు తాము కృషి చేస్తామని మంత్రులు తెలిపారు. పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ ద్వారా 55వేల క్యూసెక్కులు డ్రా చేసుకునేందుకు తీసుకోవాలని మంత్రులను ఆదేశించారు. నదుల అనుసంధానం చేయడం ద్వారా ప్రతి ఎకరాకు నీళ్ల/ ఇచ్చేందుకు ప్రభుత్వం పెద్దఎత్తున కృషి చేస్తుందన్నారు. రైతుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్లి పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రితో సంప్రదించి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో 2024-25సంవత్సరానికి ఖరీఫ్ పంటలకు గాను తెలుగు గంగ పథకం కింద ఆగస్టు ఒకటో తేది నుండి 1000 క్యూసెక్కుల నీటిని వరి నాట్ల కొరకు నీటిని విడుదల చేస్తూ రోజు రోజుకు పెంచుకుంటూ స్థిరీకరించి ఆయకట్టును నీటిని విడుదల చేసేందుకు తీర్మానించారు. ఈ సంధర్భంగా సమావేశంలో పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ తెలంగాణ తరహాలోనే వరద జలాలను వృధా చేయకుండా డ్రా చేసి ప్రాజెక్టులను నింపేందుకు చర్యలు తీసుకోవాలని, సిద్ధాపురం, శివ భాష్యం, బానకచర్ల నుండి కాలువల ద్వారా వెల్లే ప్రవాహాల తూములు, స్లూఈస్‌ల మరమ్మత్తులను వెంటనే చర్యలు తీసుకోవాలని, కేసీ కెనాల్ చివరి ఆయకట్టు వరకు నీరు అందించేందుకు వెలగమన్ డ్యాం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, కేసీ కెనాల్ 0 నుండి 130కిలోమీటర్ల వరకు మరమ్మత్తులు చేపట్టి స్థిరీకరించిన ఆయకట్టుకు నీరు అందించాలని మంత్రులను కోరారు. ఈ కార్యక్రమంలో కర్నూలు, నంద్యాల జిల్లాల ఇరిగేషన్ ఎస్సీలు రెడ్డి శేఖర్‌రెడ్డి, వెంకటరమణ, ఆర్డీవోలు మల్లికార్జున రెడ్డి, మహేశ్వర్ రెడ్డి, ఎం.దాసు, అన్నిసాగు నీటి ప్రాజెక్టుల ఈఈలు, డీఈ వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంగ రిజర్వాయర్ వద్ద ప్రమాదం

ప్రొద్దుటూరుకు చెందిన ముగ్గురు యువకులు మృతి

విశాదంగా మారిన సరదా



దువ్వూరు, జూలై 29, ప్రభాతవార్త:



దువ్వూరుకు సమీపంలోని చల్లబసాయిపల్లె సమీపం వద్ద గల తెలుగుగంగ ప్రాజెక్టులో భాగమైన రిజర్వాయర్-1 వద్ద ముగ్గురు యువకుల సరదా విశాదంగా మారింది. వివరాల్లోకి వెలితే చల్లబసాయిపల్లె వద్ద గల తెలుగుగంగ రిజర్వాయర్ వద్దకు ప్రతి రోజు సందర్శకులు వస్తూ ఉంటారు. అక్కడ సరదాగా గడిపేందుకు భోజనాలు చేసి అక్కడే ఈత కొడుతూఉంటారు. అందులో భాగంగా ఆదివారం ప్రొద్దుటూరుకు చెందిన పవర్‌హౌస్ రోడ్డుకు చెందిన ఎస్.కె ముదపీర్(22), మౌలానా ఆజాద్ వీధికి చెందిన పట్నం రహమతుల్లా(23), సుందరాచార్యుల వీధికి చెందిన వేంపల్లి షాహిద్(23)లు సరదాగా ఆదివారం మధ్యాహ్నం అక్కడికి వెల్లారు. ముగ్గురు యువకులు తమ మోటార్ సైకిల్‌లను సమీపంలోని గోశాల వద్ద ఉంచి రిజర్వాయర్ నీటి వద్దకు వెల్లి సరదాగా సెల్ఫీ దిగారు. సరదాగా దిగిన సెల్ఫీని ఆదివారం సాయంత్రం 4గంటల సమయంలో స్నేహితులకు, తెలిసిన వారికి వాట్సాప్ ద్వారా పంపారు. ఈ ముగ్గురు యువకులు ఈత కోసం వెల్లి తిరిగి రాత్రి ఇంటికి చేరలేదు. తల్లిదండ్రులు స్నేహితుల ద్వారా ఆరా తీశారు. సెల్ఫీ ద్వారా చల్లబసాయిపల్లె రిజర్వాయర్ వద్ద ఉన్నారని గుర్తించి కుటుంబసభ్యులు మైదుకూరు, దువ్వూరు పోలీసులను ఆశ్రయించారు. రిజర్వాయర్ సమీపంలోనే సెల్‌ఫోన్‌లు, దుస్తులు ఆధారంగా గుర్తించి నీటిలో గల్లంతైనట్లు నిర్ధారణకు వచ్చారు. వెంటనే చిన్న సింగనపల్లెలో ఉన్న చాపలు బట్టే వారిని పిలిపించి బోట్ల ద్వారా వెతికించారు. అలాగే అగ్నిమాపక శాఖకు చెందిన సిబ్బంది కూడ గాలింపు చర్యలు చేపట్టారు. చాపాడు మండలం ఖాదర్‌పల్లె గ్రామానికి చెందిన గజ ఈతగాళ్లను కూడ రప్పించారు. అనంతరం చిన్నసింగనపల్లెకు చెందిన చేపలు పట్టేవారి వలలకు రెండు మృతదేహాలు లభించాయి. అలాగే ఖాదర్‌పల్లెకు చెందిన గత ఈతగాడు ఒక మృతదేహాన్ని వెలికితీశాడు. ముగ్గురు మృతదేహాలు బయటికి రాగా వారి బంధువులు, స్నేహితులు రోధించారు. సరదాగా గడింపేందుకు వెల్లి విశాదంగా మారిపోయింది. సోమవారం ఉదయం 10గంటల నుండి గాలింపు బృందాలు గాలించగా రెండు గంటలకు ముగ్గురి మృతదేహాలు బయటపడ్డాయి. మృతదేహాల గాలింపులో మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్, దువ్వూరు ఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, గ్రామస్థులు, సహకారం అందించారు. మూడు కుటుంబాలకు చెందిన ముగ్గురు యువకులు మృతి చెందడం, అలాగే చేతికివచ్చిన వారు మరణించడంతో వారి కుటుంబంలో విశాధచాయలు అలుముకున్నారు. కేవలం సెల్ఫీ కోసం దిగి ఒకరికొరకు నీటిలో పడిపోయి ఉంటారని బావిస్తున్నారు. ఏది ఏమైన గత 10సంవత్సరాలుగా తెలుగుగంగ రిజర్వాయర్ వద్ద తరచూ ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. ప్రతి ఆదివారం అక్కడ సందర్శకుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అందులో బాగంగానే ఈ యువకులు సరదా కోసం వచ్చి నీటిలో సెల్ఫీ దిగా ప్రమాదవశాత్తు మరణించారు. మృతదేహాలను ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మైదుకూరు అర్బన్ సీఐ మస్తాన్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.







# అర్జీదారుల నాణ్యమైన పరిష్కారం అందాలి





కడప, జూలై 29, ప్రభాతవార్త

పలు సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వచ్చే అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారాలు చూపాలని జిల్లా కలెక్టర్ శివశంకర్ అన్ని ప్రభుత్వ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్‌హాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్తఓ పాటు అదితిసింగ్, డిఆర్ఓ గంగాధర్‌గౌడ్, ఐసిడిఎస్ పిడి శ్రీలక్ష్మిలు హాజరై ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోగా తప్పనిసరిగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా ఖాజీపేట మండలం అప్పనపల్లెకు చెందిన వీరశేఖర్ తాను కొన్నేళ్లుగా పక్షవాతంలో నడవలేని స్థితిలో మంచానికే పరిమితం అయ్యానని, ప్రత్యేక పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. వేంపల్లెకు చెందిన సుశీల తనకు ప్రభుత్వం మంజూరు చేసిన ఇల్లు పూర్తయినా, బిల్లులు ఇంకా అందలేదని బిల్లులు మంజూరుచేయాలని కలెక్టర్‌కు విన్నవించారు. సికెదిన్నె మండలం ఊటుకూరుకు చెందిన గుర్రాల రెడ్డమ్మ తన స్థలాన్ని ఆక్రమించి గుడిని నిర్మించారని తహసీల్దార్ జారీ చేసిన సర్టిఫికెట్‌ను రద్దు చేయాలని కోరుతూ కలెక్టర్‌కు విన్నవించారు. ఖాజీపేట మండలం, తుదుములపల్లెకు చెందిన వెంకటసురేష్ తన భూమిని ఆన్‌లైన్‌లో మార్చాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వివిధ శశఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కుంగ్ ఫూ, కరాటే లో గోల్డ్ మెడల్ సాధించిన ప్రొద్దుటూరు విధ్యార్థులు

**ప్రొద్దుటూరు, జూలై 29, ప్రభాతవార్త:**



12వ జాతీయ స్థాయి ఓపెన్ కుంగ్ ఫు, కరాటే ఛాంపియన్‌షిప్ పోటీలలో ప్రొద్దుటూరులోని హెచ్‌బి మార్షల్ ఆర్ట్స్ అకాడమికి చెందిన ఐదుగురు విద్యార్థులు అండర్ 14 17ఫైటింగ్ విభాగంలో గోల్డ్ మెడల్ సాధించినట్లు కుంగ్ ఫు, కరాటే మాష్టర్ జెకె సొహైల్ తెలిపారు. ఇటీవల హైదరాబాదులో బ్రూస్ లీ జీత్ కూనెడో స్పోర్ట్స్ ఆల్ స్టైల్స్ ఫెడరేషన్ ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 12వ జాతీయ స్థాయి ఓపెన్ కుంగ్ ఫు కరాటే పోటీలు నిర్వహించారని, జాతీయ స్థాయిలో విధ్యార్థులు పోటీలలో పాల్గొన్నట్లు తెలిపారు. ప్రొద్దుటూరు నుండి ఎస్.జునైద్, ఎస్.అబ్దుల్ జావీద్, టి.నరసింహ, ఎస్ఎండి జాయిద్, వై.నాగలహరి అనే విధ్యార్థులు గోల్డ్ మెడల్ సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కరాటే జాతీయ ఓపెన్ ఛాంపియన్‌షిప్‌లో ఐదుగురు విధ్యార్థులు గోల్డ్ మెడల్ సాధించిన సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ జాతీయ స్థాయిలో ప్రొద్దుటూరు పట్టణ కీర్తిని ఇనుమడింపజేసిన విధ్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు.

## రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు తొలగింపు

**ఖాజీపేట, జూలై 29, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని కూనవారిపల్లె పంచాయతీలో గల పిచ్చపాటిపల్లి గ్రామంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లను, పిచ్చి మొక్కలను సోమవారం ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి జేసీబీ సహాయంతో సొంత ఖర్చులతో తొలగించారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న కంపచెట్లు, రోడ్డుపైకి రావడానికి వాహణదారులు ఇబ్బందులకు గురవడంతో పాటు, గ్రామస్థులతో రాత్రి సమయంలో ఇబ్బందికరంగా మారడంతో సమస్య తెలుసుకున్న ఐ టిడిపి మండల అధ్యక్షుడు పాపన మల్లికార్జున రెడ్డి స్పందించి సొంత నిధులతో పనులు చేపించడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఆవులలో లంపి చర్మవ్యాధిపై అవగాహణ కలిగిఉండాలి

**ముద్దనూరు, జూలై 29, ప్రభాతవార్త:**



ఆవులలో వచ్చు కొత్త రకం వ్యాధి లంపి చర్మవ్యాధిపై పాడి రైతులు తప్పకుండా అవగాహణ కలిగి ఉండాలని మండల వెటర్నరీ అధికారి వాసా శ్రీనివాస పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో 32ఆవులకు ఇప్పటివరకు మండలం మొత్తం మీద 356 ఆవులు, ఎద్దులకులంపి చర్మవ్యాధి టీకాలు వేసినట్లు తెలిపారు. లంపి చర్మవ్యాధి అనేది పశువులకు వచ్చే వైరల్ ఇన్ఫెక్షన్, ఈ వ్యాధి వల్ల జ్వరము, కళ్ల నుండి నీరు కారడము, నోటి నుండి జొల్లు కారడము, చర్మము మరియు ఇతర భాగాలపై నాడ్యూల్స్ కలిగి ఉండడము చూడవచ్చు. ఈ నాడ్యూల్స్ బాగా చుట్టు ముట్టబడి గుండ్రముగా, కొద్దిగా పూకి లేచి, ధృడముగా మరియు బాధాకరముగా ఉంటాయి. ఈ వ్యాధి వల్ల పాల దిగుబడి తగ్గడము, ఆకలి మన్నియించడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్క పాడి రైతు తప్పకుండా పశువైద్యాధికారులను సంప్రదించి లంపి చర్మవ్యాధికి తప్పకుండా టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది, పాడి రైతులు పాల్గొన్నారు.

## నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**ముద్దనూరు, జూలై 29, ప్రభాతవార్త:**

మంగళవారం నాడు ఉదయం 10:30గంటలకు సాధారణ మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ కార్యాలయావరణలో నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి చంద్రమౌళీశ్వర్ ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు. మండల అధికారులు వారి శాఖ పరిధిలోని సమస్యలపైన నివేదికలు తీసుకొని తప్పకుండా హాజరుకావాలని సూచించారు.

## శివోహం ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నప్రసాద సేవ

**ప్రొద్దుటూరు అర్బన్, జూలై 29, ప్రభాతవార్త:**



శివోహం అన్నప్రసాద సేవా సంఘం వారి ఆధ్వర్యంలో సోమవారం రెడ్డి సేవా సంఘం, రెడ్డి కళ్యాణ మండపం ఆధ్వర్యంలో అన్న ప్రసాద సేవ నిర్వహించారు. స్థానిక అగస్త్యేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా వారి సహకారంతో దాదాపు 800 మంది ఈ కార్యక్రమంలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఉపాధనయక్షులు మురుకూటి సూర్య నారాయణ, సభ్యులు విష్ణు, నారాయణ, విజయకుమార్, లింగారెడ్డి, కల్లూరు ప్రభాకర్ రెడ్డి, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సర్వే నిష్పక్షపాతంగా చేయండి

**– ఏపీడీ మధుబాబు**

**తంబళ్లపల్లె, జూలై 29, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో మంగళవారం నుంచి ఉపాధి హామీ కరువు పనులు, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్, సామాజిక పెన్షన్లపై నిష్పక్షపాతంగా సామాజిక సర్వే నిర్వహించాలని డీఆర్పీలను ఏపీడీ మధుబాబు సూచించారు. సోమవారం ఐకేపీ కార్యాలయంలో జరిగిన సామాజిక సర్వే అధికారుల బృందంతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023-24లో జరిగిన 1204 ఉపాధి పనులకు గాను రూ.11.12 కోట్ల పనులు జరిగినటున్ల చెప్పారు. సర్వేకి సిబ్బంది, కూలీలు, ప్రజలు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి,ఏఈలు అశోక్, హరినాథ్, ఎస్ఆర్పీ సుబ్బారావు, ఈసీ రామన్న, ఏఎస్పీ లోకేష్‌రెడ్డి, డీఆర్పీలు నాగిరెడ్డి, భగవాన్, హరేంద్ర, నరేష్, మల్లేష్, పృద్వీ, చెంగయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు, వెంకటరమణ, నాగార్జున, శేఖరమ్మ, శంకర్, కంప్యూటర్ ఆపరేటర్లు రామచంద్ర, అయేషాలు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లెలో విద్యుత్తు చౌర్యం : – 44 కేసులు నమోదు

**తంబళ్లపల్లె, జులై 29, ప్రభాతవార్త:**



తంబళ్లపల్లె మండలంలో సోమవారం విద్యుత్తు చౌర్యం జరుగుతోందని ఫిర్యాదులు రావడంతో విద్యుత్తు శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఉదయం నుంచి విద్యుత్తు శాఖ ఎస్ఈ శ్రీనివాసబాబు, ఈఈ బాలాజీల నేతృత్వంలో జరిపిన విజిలెన్స్ దాడులలో 44 మంది విద్యుత్తు చౌర్యానికి పాల్పడినట్లు గుర్తించి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.విద్యుత్తు చౌర్యానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వారి వెంట విద్యుత్తుశాఖ విజిలెన్స్ సిబ్బంది పాల్గొన్నారు.

## డా.సి.నారాయణరెడ్డికి నివాళి

**కడప వైద్యవిభాగం, జులై 29, ప్రభాతవార్త:**



స్వర్గీయ డా.సి.నారాయణరెడ్డి రచించిన గీతాలను నేటికి మరువలేమని నందమూరి బాలకృష్ణ, ఎన్టీఆర్ అభిమాన సంఘం ఉపాధ్యక్షులు అల్లా బకాష్ అన్నారు. సోమవారం హబీబుల్లా వీధిలో కవి మాజీ రాజ్యసభ సభ్యులు సి.నారాయణరెడ్డి 93వ జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో మహ్మద్‌బాషా, బాలకృష్ణ అభిమాన సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## శ్రీవల్లిదేవసేన సమేత సుబ్రమణ్యం కళ్యాణోత్సవం

**రామసముద్రం, జులై 29 ప్రభాతవార్త :**



మండల కేంద్రంలోని దిగువపేటలో వెలసిన శ్రీ పార్వతి సమేత చంద్రశేఖర్‌స్వామి ఆయలంలో వెలసిన సుబ్రమణ్యం స్వామికి ఆడికృత్రిక మహోత్సవంలో బాగంగా కళ్యాణోత్సవం నిర్వహించారు. సోమవారం ఉదయం 9గంటలకు అభిషేకాలు, వస్త్రాలంకరణ, పుష్పాలతో నిర్వహించారు. మంగళవారం శ్రీవల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యం స్వామికి అభిషేకాలు అలంకరణలు అర్చనలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి అధికసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు.

## జనసేన సభ్యత్వంలో ప్రతి ఒక్కరూ పనిచేయాలి

**బి.కొత్తకోట, జులై 29 ప్రభాతవార్త :**

బి.కొత్తకోటలో జనసేన మండల నాయకులు సోమవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో చిత్తూరుజిల్లా జనసేన పార్టీ జాయింట్ సెక్రటరీ షాకీర్‌బాషా మాట్లాడుతూ ప్రతి జనసేన కార్యకర్త ఒక్క సైనికునిగా పనిచేసి పార్టీ బలోపేతం చేయాలని అలాగే జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాల గడువు పెంచారని తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు ఖలీల్, ప్రధాన కార్యదర్శి సయ్యద్‌బాషా, సీనియర్ నాయకులు కొత్తపల్లి సుబ్బరాజు, గజ్జల రెడ్డప్పలు పాల్గొన్నారు.

## బస్సులు సమయానికి నడపాలి

**రామసముద్రం, జులై 29 ప్రభాతవార్త :**



మండలంలోని ఆర్టీసి బస్సులను సమయానికి నడపాలని ఏబివిపి విద్యార్థులు ఆర్టీసి డిపో మేనేజర్ గీతకు సోమవారం వినతిపత్రం అందజేశారు. కళాశాలలకు, స్కూల్స్‌కు వెళ్ళే విద్యార్థులకు సమయానికి బస్సులు రాకపోవడంతో చాలా అవస్థలు పడుతున్నామని తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం బస్సులు సమయానికి నడపాలని వినతిపత్రంఅందజేశారు. ఆర్టీసి బస్సులు ఉదయం, సాయంత్రం సమయాల్లో సమయానికి నడిపేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఏబివిపి ఉపాధ్యక్షులు నవీన్, చెంబకూరు కార్యదర్శులు శ్రీనూ, కిరణ్, మోహన్, తదితరులుపాల్గొన్నారు.

## వ్యవసాయ రంగంపట్ల నిర్లక్ష్యం విడనాడాలి

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :**



ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌లో వ్యవసాయ రంగానికి నిధులు కేటాయింపులపై నిర్లక్ష్యం చూపిందని, వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుంచి రైతుల ఆత్మహత్యల నుంచికాపాడాలని వ్యవసాయశాఖ మాజీ మంత్రి, రైతు సంఘాల సమన్వయ సమితి కన్వీనర్ వడ్డే శోభానాదీశ్వర్‌రావులు డిమాండ్ చేశారు. సోమవారం మదనపనల్లెలోని ఎన్‌విఆర్ పంక్షన్‌హాలులో ఏపి రైతు సంఘం అధ్యక్షులు ఈశ్వర్య అధ్యక్షతన రైతు సమ్మేళనం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని వీరు మాట్లాడుతూ కార్పోరేట్లకు పన్ను రాయితీలు, రుణమాఫీలు చేస్తున్నారని రైతాంగానికి మాత్రం బడ్జెట్ కోతలు పెడుతూ వ్యవసాయ రంగాన్ని గాలికి వదిలేసిందని తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థను పటిష్ట పరచాల్సిందిపోయి బలహీనం చేస్తున్నారన్నారు. గ్రామీన ఉపాధి హామీ పనికి నిధులు కూడా తగ్గించేశారన్నారు. ఈ కార్యక్రమమంలో ఏపి రనైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రసాద్, కాటమయ్య, జమలయ్య, మహేష్, సిపిఐ జిల్లా కార్యదర్శి నరసింహులు, జిల్లా ప్రధానకార్యదర్శి సాంబశివ,క్రిష్ణప్ప, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రత చర్యలు చేపట్టాలి

**దువ్వూరు, జూలై 29, ప్రభాతవార్త:**



స్థానిక కస్తూరిబా పాఠశాలలో చదువుతున్న విధ్యార్థులు ప్రతిరోజు పరిశుభ్రత చర్యలను చేపట్టాలని దువ్వూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రోషిణి అన్నారు. సోమవారం కస్తూరిబా పాఠశాలలోని వాటర్‌ప్లాంట్‌ను, అలాగే వంట శాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న సిబ్బంది పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. స్టాఫ్ డయేరియా గురించి వివరించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సీజనల్ వ్యాధులు రాకుండా చర్యలు తీసుకోవాలని, అలాగే దోమలు కుట్టకుండా దోమతెరలు వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సువర్ణ, రాజగోపాల్ తదిరతులు పాల్గొన్నారు.

## దళితుల అభివృద్ధికి పాటుపడండి

**– రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు రామాజీ ఇమ్మానియేలు, తాళ్లపాక వినోద్‌కుమార్**

**కడప కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త:**



దళితులపై అసభ్యంగా ప్రవర్తించిన దాడులు చేసినా సహించేది లేదని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఇమ్మానియేలు, వినోద్‌కుమార్‌లు ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతకు ముందు కడప నగరం అంబేద్కర్ విగ్రహం సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకు ర్యాలీగా వచ్చారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం ఇచ్చి మీడియాతో మాట్లాడుతూ అణగారిన ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడాలన్నారు. దళితులపై జరుగుతున్న దాడులను అరికట్టాని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా విజిలెన్స్ కమిటీలు వేయాలన్నారు. కులవివక్షతపై పోరాటం సాగిస్తున్నామన్నారు. ఈ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పసల ఏసేబు, కడప జిల్లా అధ్యక్షులు ఉల్లి కిరణ్‌కుమార్, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుద్దపల్లి మురళీ ప్రసాద్, రాయలసీమ ప్రధాన కార్యదర్శి అరుణ్‌కుమార్, కడప జిల్లా ఉపాధ్యక్షులు పుల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి సి.కె.కుమార్, పబ్బాపురం సర్పంచ్ లక్ష్మిరెడ్డి పాల్గొన్నారు.

## కడపకు వచ్చిన కర్నూలు రేంజి డీజీ కోయ ప్రవీణ్

**కడప క్రైం, జులై 29, ప్రభాతవార్త:**



కడపలోని ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి సోమవారం కర్నూలు–కడప రేంజ్ డీజీ కోయ ప్రవీణ్ విచ్చేశారు. ఆయనను కడపలో జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజు కలిశారు. తరువాత జిల్లా పోలీసు అధికారుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు శంకర్, జిల్లా అధ్యక్షుడు దూలం సురేష్, అనంతరం పోలీసు అధికారుల సంఘం మాజీ గౌరవాధ్యక్షుడు నర్రెడ్డి చంద్రశేఖర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపికను అందజేశారు. అనంతరం డీఐజీ అన్నమయ్య జిల్లా పర్యటనకు వెళ్లారు.

## 6.6 కిలోల గంజాయి స్వాధీనం

**– నలుగురు నిందితులు అరెస్ట్ – ఎస్పీ హర్షవర్ధన్‌రాజు**

**కడప క్రైం, జులై 29, ప్రభాతవార్త:**



జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలతో కూడిన డిస్ట్రిక్ట్ నార్కోటిక్స్ కంట్రోల్ సెల్ (డీఎన్‌సీసీ) ఆధ్వర్యంలో సోమవారం జిల్లాలోని పలు పోలీసు స్టేషన్ల పరిధిలో మెరుపు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 6.6 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని నలుగురు నిందితులను అరెస్టు చేశారు. జిల్లాలో గంజాయి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. గంజాయి సమాచారాన్ని 14500 టోల్ ఫ్రీ నంబరుకు తెలపాలని కోరారు. చెన్నూరు పీఎస్ పరిధిలో డీఎస్ఆర్ మిల్ సమీపంలో పుల్లయ్య అనే నిందితున్ని అరెస్టు చేసి 3.5 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. కడప వన్‌టౌన్ పరిధిలో జనార్ధన్, ఓబులేసు అనే నిందితులను అరెస్టు చేసి 2 కిలోల, రిమ్స్ పీఎస్ పరిధిలో జగదీశ్ అనే నిందితున్ని అరెస్టు చేసి 1100 గ్రాములు గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగింది.

## కార్మికుల అటెండెన్స్ తనిఖీ

**కడప వైద్యవిభాగం, జులై 29, ప్రభాతవార్త:**



పట్టణంలోని 44వ డివిజన్‌లో సోమవారం అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్ర కార్మికుల వారి అటెండెన్స్ తనిఖీ చేయడం జరిగింది. వర్షాకాలం వస్తున్నందున అతి సార, డెంగీ, టైఫాయిడ్, మలేరియా జ్వరాలపై అప్రమత్తంగా ఉండి పరిశుభ్రత పాటించాలని సూచనలు సలహాలు చేశారు.

## ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 9న చలో ఢిల్లీ

**ఎస్సీ వర్గీకరణపై మాదిగల మహాధర్నకు తరలిరావాలని పిలుపు**

**ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ**

**ప్రొద్దుటూరు, జూలై 29, ప్రభాతవార్త:**



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంద రోజులలో ఎస్సీ వర్గీకరణ అలాగే ఏబిసిడిలుగా విభజిస్తామని చేస్తామని చెప్పి పది సంవత్సరాలు అయిన ఎస్సీ వర్గీకరణ చేయక బిజెపి పెద్దలు మాట తప్పారని అందుకే ఆగస్టు 9న ఎస్సీ వర్గీకరణకై ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర ఏపి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మాదిగల మహాధర్నా చేపట్టనున్నట్లు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి సుధాకర్ మాదిగ తెలిపారు. సోమవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి అధికారంలోకి రాగానే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ అలాగే ఎస్సీలను ఏబిసిడిలుగా విభజిస్తామన్న బిజెపి పెద్దలు ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంట్ సమావేశాలు నిర్వహించిన ప్రతిసారి వేలాదిమంది మాదిగలు మాదిగ ఉప కులాలు ప్రజలు ఎంతో కష్టనష్టాలకు ఓర్చి దేశ రాజధాని ఢిల్లీలో అనేక రూపాలలో ధర్నాలు చేసినప్పటికి ఫలితం లేదన్నారు. ఉషా మెహరా నివేదిక ఆధారంగా ఎస్సీ వర్గీకరణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర్ణ రాజు మాదిగ ఆధ్వర్యంలో ధర్నా తలపెట్టిన చలో ఢిల్లీ మాదిగల మహాధర్నాకు రాష్ట్ర వ్యాప్తంగా మాదిగ కుల బాంధవులు భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షురాలు రాజేశ్వరి, రాష్ట్ర మహిళా కార్యదర్శి మద్దిలేటమ్మ మరియు రాజేష్‌లు పాల్గొన్నారు.

## విద్యా వారోత్సవాల సందర్భంగా అవగాహన సదస్సు

**రాయచోటి గ్రామీణ, జులై 29, ప్రభాతవార్త:**



లయన్స్ క్లబ్ ఆఫ్ రాయచోటి ఆధ్వర్యంలో విద్యా వారోత్సవాల సందర్బంగా రాయచోటి డైట్ కాలేజీలో లయన్ పి.ఎస్. హరినాథ్‌రెడ్డి, లయన్ శివారెడ్డి, లయన్ ప్రసాద్ నాయుడుల ఆర్థిక సౌజన్యంతో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించి తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ విద్యా వారోత్సవాలు మా వంతుగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాల చేయాలనే నేడు కాలేజీ విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగిందన్నారు. కాలేజీ ప్రిన్సిపల్ జ్యోతిర్మయి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సేవలు విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎంటీ కోఆర్డినేటర్ లయన్ హరినాథ్‌రెడ్డి, జోన్ ఛైర్మన్ లయన్ షేక్ మహ్మద్, కార్యదర్శి లయన్ షేక్ ఇందాద్ అహ్మద్, కోశాధికారి లయన్ జి.కిశోర్‌కుమార్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు లయన్ షేక్ చాన్‌బాషా, లయన్ శ్యాం, వినోద్‌కుమార్ నాయక్, స్టాఫ్ రెడ్డప్పరెడ్డి, శివ భాస్కర్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏజీ గార్డెన్ ప్రజల సమస్యలు పరిష్కరించాలి

**– సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథ్ నాయక్**

**రాయచోటి గ్రామీణ, జులై 29, ప్రభాతవార్త:**



ఏజీ గార్డెన్ ప్రజల సమస్యలు పరిష్కరించాలని సీపీఐ అన్నమయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు బుక్కే విశ్వనాథ్ నాయక్ ఏజీ గార్డెన్ ప్రజలతో కలిసి కలెక్టరేట్ వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరుకు వినతిపత్రం సమర్పించి మీడియాతో మాట్లాడుతూ ఏజీ గార్డెన్ కాలనీ ఏర్పాటు సంవత్సరాలు అవుతున్నా కనీస మౌలిక వసతులు లేవని 3వేలకు పైగా జనాభా ఉన్నారని తెలిపారు. అలాగే ఏజీ గార్డెన్‌ను మున్సిపాలిటీలో కలపాలని లేనిపక్షంలో ప్రత్యేక గ్రామ పంచాయతీని కేటాయించాలని డిమాండ్ చేశారు.

## ఉత్తమ సేవలతోనే సమాజంలో ఉపాధ్యాయులకు గుర్తింపు

**– సన్మాన సభలో ఎంఈవో వెంకటేష్ నాయక్**

**సుండుపల్లె, జులై 29, ప్రభాతవార్త:**



ఉత్తమ సేవలతోనే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందని ఎంఈవో వెంకటేష్ నాయక్ అన్నారు. సుండుపల్లి మండల తిమ్మసముద్రం జిల్లా పరిషత్ ఉర్దూ ఉన్నత పాఠశాలలో సోమవారం ఉదయం సుధాకర్‌రెడ్డి పదవీ విరమణ సందర్బంగా ప్రధానోపాధ్యాయులు షేక్ ఆరీఫుల్లా ఆధ్వర్యంలో సన్మాన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మాజరైన ఎంఈవో మాట్లాడుతూ విద్య పరంగా, సామాజికంగా ఉత్తమ సేవలు అందిచినప్పుడే ఉపాధ్యాయులకు సమాజంలో గుర్తింపు లభిస్తుందన్నారు. అనంతరం సుధాకర్‌రెడ్డి సేవలను కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆరీఫుల్లా, ఎంఈవో రవినాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం అబీదుల్లా, సుండుపల్లె, తిమ్మసముద్రం రాష్ట్ర నాయకులు రవీంద్రనాథ్‌రెడ్డి, గ్రామ ప్రజలు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళలను రక్షించడమే పోష్ యాక్ట్

**ప్రొద్దుటూరు, జులై 29, ప్రభాతవార్త:**



ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పనిచేస్తున్న మహిళలను రక్షించడానికి కేంద్ర ప్రభుత్వం పోష్ యాక్ట్–2013ను అమలు చేసిందని ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్ట్ సీడీపీఓ హైమావతి తెలిపారు. మున్సిపల్ కార్యాలయ సమావేశ భవణంలో సోమవారం మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి అధ్యక్షతన పోష్ యాక్ట్‌పై మహిళా ఉద్యోగులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా సీడీపీఓ మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల కార్యాలయాలతో పాటు ఇటుకల ఫ్యాక్టరీలు, నర్సింగ్ హోంలతో సహా మహిళలు పనిచేసే అన్ని ప్రాంతాల్లో ఈ చట్టం వస్తుందన్నారు. పది మందికి తక్కువ కాకుండా పనిచేసే ప్రతి పరిశ్రమలో చట్టాన్ని అమలు చేశారన్నారు. పట్టణ ప్రాంతానికి సంబంధింకి మున్సిపల్ కమీషనర్, రూరల్ ప్రాంతానికి సంబంధించి తహసీల్దార్, జిల్లాకు సంబంధించి కలెక్టర్ నోడల్ ఆఫీసర్లుగా ఉంటారన్నారు. మహిళలను మానసిక, శారీరక వేధింపులకు పాల్పడితే నేరుగా ఫిర్యాదు చేయవచ్చని ఫిర్యాదు చేసిన వారంలోపు సదరు వ్యక్తికి నోటీసు రాజీ చేసి, 90రోజుల లోపు విచారిస్తారని తెలిపారు. పోష్ యాక్ట్ కమిటీల్లో 50శాతానికి తగ్గకుండా మహిళలు ఉంటారన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ రఘునాథ రెడ్డి, ఎస్ఐ హైమావతి, డిప్యూటీ డీఎంహెచ్ఓ శాంతికళ, ఎంఈఓ సావిత్రమ్మ, పోష్ చట్టం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ ఉమామహేశ్వరి, లేబర్ ఆఫీసర్ పావని తదితరులు పాల్గొన్నారు.

## పౌరహక్కుల దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా జరపాలి

**కడప కార్పొరేషన్, జులై 29, ప్రభాతవార్త:**



దళితులపై కొనసాగుతున్న కుల వివక్ష పోవడానికి వారి అభ్యున్నతికి ప్రతి నెలా పౌరహక్కుల దినోత్సవం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని బీసీ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు మచ్చయ్య గారి నాగమల్లేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఇమ్మానియేలు, వినోద్‌కుమార్‌లు అన్నారు. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. దళితులపై వివక్షకు తావు లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పబ్బాపురం సర్పంచ్ లక్ష్మిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పూసల ఏసేబు తదితరులు పాల్గొన్నారు.

# భూకబ్జాదారులైన ఎవరిని వదిలిపెట్టం

## దస్త్రాల దగ్ధం కేసులో ప్రభుత్వ సీరియస్ - ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :**



నియోజకవర్గంలో భూకబ్జాదారులకు పాల్పడిన వారిని ఎవరిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, మదనపల్లె సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన దస్త్రాల దగ్ధం కేసులో ప్రభుత్వం సీరియస్‌గా ఉందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సబ్‌కలెక్టరేట్ అగ్నిప్రమాదానికి సంబంధించి ప్రభుత్వం ఇప్పటికే ఇద్దరు ఆర్డీఓలు, ఓ సీనియర్ అసిస్టెంట్‌ను సస్పెండ్ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిసరాల్లో డికేటి, చుక్కలభూములు, 22-ఎలో భూకబ్జాలకు పాల్పడిన వారిని శిక్షించి ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం జరుగుతుందన్నారు. నియోజకవర్గంలో సుమారు రూ.1000కోట్లుకు పైగా భూకబ్జాలు జరిగాయన్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడు నాయకులు భూ కబ్జాలే అజెండాగా చేసుకోవడం జరిగిందన్నారు. కాలనీల్లో ఇండ్ల స్థలాల నుంచి పెద్ద పెద్ద భూ ఆక్రమణలకు పాల్పడ్డారన్నారు. వీటిపై ముఖ్యమంత్రి స్పందించడం వల్ల కలెక్టరేట్ అగ్నిప్రమాదానికి కారకులుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న వారికి తగిన శిక్ష పడుతుందన్నారు. తప్పుచేసిన వారు ఎంతటివారైనా ప్రభుత్వం ఉపేక్షించదు అన్నారు. ఐదేళ్ళ వైకాపా పాలనలో రెవెన్యూ విభాగానికి సంబంధించి కోట్లాదిరుపాయలు అవినీతి చోటు చేసుకొందన్నారు. రూరల్ మండలంలోని సిటిఎంలో ఓ రోజు ప్రత్యేక గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు. భూ మాఫియా, ఇసుక మాఫియా గురించి ప్రత్యేక అధికారిచే విచారణ చేపట్టడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు నాదేళ్ళ విద్యాసాగర్, శ్రీరామ రామాంజనేయులు, ఎస్.ఎ.మస్తాన్, రెడ్డిప్రసాద్, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందరూ సహకరించండి : ఎంపీపీ

**రామాపురం, జులై 29, ప్రభాతవార్త:**



మండల అభివృద్ధికి సభ్యులందరూ అధికారులు, సర్పంచులు, ఎంపీటీసీలు సమిష్టిగా కృషి చేసి అభివృద్ధి చేయాలని ఎంపీపీ గండికోట విజయలక్ష్మీ అన్నారు. స్థానిక మండల పరిషత్ సభాభవనంలో సోమవారం మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలతో పాటు మండల కేంద్రంలో అభివృద్ధికి అందరూ సహకరించాలన్నారు. అనారోగ్యంపై పలు సూచనలు, సలహాలు చేశారు. అనంతరం డిప్యూటీ తహసీల్దారు సిద్దేశ్వరరావు ప్రసంగించారు. రేషన్ బియ్యం ప్రభుత్వం నుంచే వచ్చే నిత్యావసర వస్తువులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. డా.వినోద్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో 40వేలు జనాభా ఉండగా మంచినీటి ద్వారా వచ్చే రోగాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఏపీవో సురేంద్రరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయని పనులు ఆవాల్సిన వారికి పనులు కల్పిస్తామన్నారు. సమావేశంలో పలువురు సభ్యులు సమస్యలు సభ దృష్టికి తెచ్చారు. ప్రతి పల్లెకు ఆర్టీసీ సర్వీసులు కలల్పిస్తామని ఏపీఎస్ ఆర్టీసీ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటరమణ, మండల ఉపాధ్యక్షులు రవిశంకర్‌రెడ్డి(బాబు), సర్పంచుల సంఘం అధ్యక్షుడు అయోధ్యపురం నాగభూషణ్‌రెడ్డి, ఎంపీడీవో ప్రభాకర్, డిప్యూటీ తహసీల్దారు సిద్దేశ్వరరావు, డా.వినోద్‌కుమార్, ఎంఈవోలు జయచంద్రుడు, రామకృష్ణుడు, ఏవో నాగమణి, జయచంద్రుడు, రామకృష్ణుడు, ఏవో నాగమణి, చంద్రబాబుల్‌రెడ్డి, ఏపీవో సురేంద్రనాథ్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, శాఖాధికారులు పాల్గొన్నారు.

# తెదేపా కార్యకర్త గిరి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్త:**



మండలంలోని కావలిపల్లె పంచాయతీ ఒంటిల్లులో గత వారం మంగళవారం రాత్రి తెదేపా కార్యకర్త గిరినాయుడు, వారి కుటుంబ సభ్యులపై తుపాకులతో బెదిరించి చంపడానికి ప్రయత్నించిన దుండగుల కాల్పుల ఘటన కలకలం రేపింది. సమాచారం తెలుసుకున్న నియోజకవర్గ ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి గిరినాయుడు వారి కుటుంబ సభ్యులును పరామర్శించారు. జరిగిన ఘటనపై వారి కుటుంబ సభ్యుల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదవశాత్తు ఎలాంటి ఘటన జరగలేదని అన్నారు. ఈకార్యక్రమంలో తెదేపా శ్రేణులు పురం రామమూర్తి, అమరనాధరెడ్డి, పల్లవోలుహేమచంద్రారెడ్డి, ప్రభాకర్‌నాయుడు, అభిమానులు పాల్గొన్నారు.

# జనసేనలో భారీ చేరికలు

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని వాల్మీకిపురంలో జనసేనలో పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి బెజవాడ దినేష్ ఆధ్వర్యంలో వాల్మీకిపురం నుంచి సుమారు 50 మంది సభ్యత్వం నమోదుచేసుకున్నారు. ఈకార్యక్రమానికి భారీగా జనసైనికులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో బెజవాడ దినేష్ మాట్లాడుతూ జనసేన పార్టీలో చేరిన వారందరికి శుభాకాంక్షలు తెలిపారు. క్రియాశీలక సభ్యత్వం గురించి అవగాహన కల్పించారు. సభ్యత్వం నమోదుచేసిన వాలంటీర్స్‌కు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలో జనసేన నాయకులు కొత్తగా పార్టీలో చేరిన వాళ్లని కలుపుకుని కలిసికట్టుగా పార్టీ బలోపేతం చేయాలని దిశ నిర్దేశాలు చేశారు. జనసేన అదినేత పవన్‌కళ్యాణ్ గారి సూచనలు మేరకుప్రతి ఒక్క జనసైనికుడు నీతి నిజాయితీకి మారుపేరుగా నిలవాలని, అసాంఘిక కార్యక్రమాలకు జనసైనికులు దూరంగా ఉండాలని తెలియజేశారు. జనసేనపార్టీలో బాటసారి, శ్రీనివాసులు, శంకరయ్య, కష్ణతేజ, సునీల్, రమేష్ ఉన్నారు.

# కాలేయ వ్యాధిపై అవగాహన కార్యక్రమం

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్త:**



నియోజకవర్గంలోని వాల్మీకిపురం మండలంలో చింతపర్తి పీహెచ్‌సీ పరిధిలో ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం సందర్భంగా వైద్యులు శ్రీవిద్య పర్యవేక్షణలో చింతపర్తి కోట వీధిలో ప్రజలకు కాలేయ వ్యాధిపై అవగాహన హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ కల్పించారు. హెపటైటిస్ చాలా ప్రమాదకరమైన కాలేయ సంబంధిత వైరల్ అంటువ్యాధి ఈ వ్యాధి వైరస్ వల్ల వస్తుంది. నిర్మూలన దిశగా ఉచిత రక్త పరీక్షల ద్వారా నిర్ధారించుకుని చికిత్స పొంది 2030 సంవత్సరానికి హెపటైటిస్ వ్యాధి రహిత సమాజంకు అందరం సహకరించాలని కోరారు. చేతుల శుభ్రతలోని ఆరు దశలను చేసి చూపించారు. వ్యాధి నియంత్రణలో భాగంగా శిశువులకు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో హెపటైటిస్ బి వ్యాక్సిన్ ఇవ్వడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈ మహమ్మద్‌రఫీ, సీహెచ్ఓ ఇందిర, ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజులను అరికట్టండి

**రైల్వేకోడూరు, జులై 29,ప్రభాతవార్త:**

రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ప్రైవేట్లు పాఠశాలల్లో అత్యధికంగా ఫీజులను గుంజుతున్నారని పట్టణంలోని విద్యార్థుల తల్లిదండ్రులు బోరున విలిపిస్తున్నారు. ముఖ్యంగా విద్యా సంవత్సరం ప్రారంభమైనప్పటి నుంచి పూర్తి స్థాయిలో ఫీజులను నోట్ బుక్కులను అత్యధికంగా ధరకు విక్రయం చేస్తున్నారు. ముఖ్యంగా ఎల్కేజీ నుండి పదవ తరగతి వరకు భారీ ఎత్తున ఫీజులను వసూలు చేయడంలో రైల్వేకోడూరు పట్టణంలో జోరుగా ప్రచారం సాగుతుంది. వీటిపై కొన్ని ప్రజా సంఘాలు ఇటీవలే పలు ప్రచార మాధ్యమాల్లో విచ్చలవిడిగా ప్రచురితం అయిందని దీనిపై సంబంధిత జిల్లా స్థాయి విద్యాశాఖ అధికారులు చొరవ చూపాలని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. మండలంలో పూర్తిస్థాయిలో అత్యధికంగా ఫీజులను వసూలు చేయడంలో ఏ పాఠశాలకు ఆ పాఠశాల విచ్చలవిడిగా పనిచేస్తున్నాయి దీనిపై ఏ ఉన్నతాధికారి కూడా కన్నెత్తి చూడకుండా ఎవరికి వారే యమునా తీరుగా వసూలు చేస్తున్నారని పట్టణంలో జోరుగా ప్రచారం జరుగుతోంది. ప్రైవేటు పాఠశాలల్లో పూర్తి స్థాయిలో మౌలిక వసతులు లేవని కొన్ని చోట్ల విద్యార్థులకు ఆడుకొనే గ్రౌండ్ లేకుండా ఉన్న పాఠశాలల్లో అత్యధిక లంచాలు తీసుకొని పాఠశాలలకు అనుమతులను ఇచ్చి ఉన్నారని వీటిపై ఎవరు విచారణ కానీ చేయలేదని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో పాఠశాలల్లో అరా కొర వసతులతోనే జరుగుతున్నదని అయితే పాఠశాల నియమ నిబంధనలను తృంగలో తొక్కి యదేచ్ఛగా అనుమతులను ఇస్తున్నారని పలువురు ప్రజా సంఘాల నేతలు పేర్కొంటున్నారు.

# ఒకేరోజు 100శాతం పెన్షన్లు పంపిణీ పూర్తి చేయాలి

**పులివెందుల రూరల్, జులై 29, ప్రభాతవార్త :**



సామాజిక పింఛన్ల పంపిణీ ఆగస్టు 1వ తేదీనే 100శాతం పూర్తి చేయాలని పులివెందుల మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో సోమవారం సచివాలయ అడ్మిన్, వెల్ఫేర్, హెల్త్ సెక్రెటరీలతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కమీషనర్ మాట్లాడుతూ వార్డు, అడ్మిన్ సెక్రెటరీలు ఆస్తిపన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి ఉంచి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. అలాగే వెల్ఫేర్ సెక్రెటరీలు తెల్లవారుజాము నుంచే పింఛన్ల పంపిణీ ప్రారంభించాలని తెలిపారు. హెల్త్ సెక్రెటరీలు సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టరు మురళీధర్, రెవెన్యూ అధికారి మునికుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్లు మరమ్మతులు చేయించాలని ఎంపీడీఓకు ఫిర్యాదు

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్తః**



పట్టణంలో ధ్వంసమైన రోడ్డను మరమ్మతులు చేయించాలని మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) పీలేరు నియోకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, ఎమార్పీయస్ నాయకులు సోమవారం స్థానిక ఎంపీడీఓ ఉపేంద్రరెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని తిరుపతిరోడ్డు, కోటపల్లె రోడ్డు తదితర ప్రాంతాల్లో జియో నెట్ వర్కు, ఇతర నెట్‌వర్కు కేబుల్ విస్తరణలో భాగంగా ఇష్టానుసారంగా జేసీబీ యంత్రాలతో తారు రోడ్డు, సీసీ రోడ్డు కాలువలుగా, గుంతులుగా తవ్వేసి వదిలేశారు. దీంతో వాహనచోదకులు, స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. పట్టణంలో ఎవరైనా తాగునీటి కుళాయి కనెక్షన్ తీసుకోవాలంటే పంచాయతీ అనుమతి తీసుకుని రోడ్లలో ఎక్కడైనా గుంతలు తవ్వితే కనెక్షన్ తీసుకున్న వారే తిరిగి రోడ్డు మరమ్మతులు చేపించాలనే పంచాయతీ నిబంధనలు అమలువుతున్నాయి. అలాంటప్పుడు జియో నెట్‌వర్కు వారు తీసిన గుంతలు, కాలువలు మరమ్మతుల బాధ్యత ఎవరు చేపడుతారో తెలియాల్సి ఉంది. జియోవారిని ప్రశ్నిస్తే కాలువలు తీయడానికి అనుమతి పొందామని నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారు. కావున సంబంధిత అధికారులు స్పందించి జియోవారు పనులు చేపట్టిన ప్రాంతాల్లో పరిశీలన చేపట్టి సీసీ రోడ్లు, తారు రోడ్లు యధా స్థానంలో మరమ్మతులు చేపట్టడానికి తగు చర్యలు తీసుకోవాలని డిమాండు చేశారు. అలాగే స్థానిక ఆర్టీసీ బస్టాండు రోడ్డుకు అడ్డంగా స్థానిక గ్రామ పంచాయతీవారు కాలువ తీసి వదిలేయడంతో వాహన చోదకులు ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్‌పీ నియోజకవర్గ ఇన్‌చార్జి గండికోట వెంకటేష్, ఎమ్మార్పీయస్ నాయకులు వెంకటరమణ, భాస్కర్, చరణ్ కుమార్, రాజేష్, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన సభ్యత్వ నమోదు ఆగస్టు 5వరకు పొడిగింపు

**పులివెందుల, జులై 29, ప్రభాతవార్త :**



జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించినట్లు పులివెందుల నియోజకవర్గ జనసేన నాయకుడు జగదీష్ తెలిపారు. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఈనెల 18న జనసేన అధ్యక్షుడు, డిప్యూటి సీఎం పవన్‌కల్యాణ్ ప్రారంభించారన్నారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమం ఆదివారంతో ముగిసింది. కానీ జనసేన అభిమానులు, కార్యకర్తలు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పొడిగించాలంటూ పవన్‌కల్యాణ్ దృష్టికి తీసుకువెళ్లారు. కార్యకర్తల విజ్ఞప్తి మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆగస్టు 5వ తేదీ వరకు పొడిగించారన్నారు. ఇప్పటికే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుండి మంచి స్పందన లభిస్తోందన్నారు. ప్రజలు గడువులోగా సభ్యత్వం నమోదు చేసుకోవాలని జగదీష్ పిలుపునిచ్చారు.

# ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్ వాడాలి

**పులివెందుల, జులై 29, ప్రభాతవార్త :**



ద్విచక్రవాహనదారులు తప్పకుండా హెల్మెట్లు వినియోగించాలని మేజిస్ట్రేట్ రామచంద్రారెడ్డి అన్నారు. సంయుగ్లాస్ యాజమాన్యం ఆధ్వర్యంలో సోమవారం హెల్మెట్ వాడకంపై స్థానిక గాంధీ సర్కిల్ నుండి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మేజిస్ట్రేట్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు హెల్మెట్ ఉండడం వల్ల తలకు ఎలాంటి గాయాలు కావని తెలిపారు. చాలామంది ప్రజలు హెల్మెట్ లేక తలకు తీవ్ర గాయాలై మరణించిన సందర్భాలు చాలా ఉన్నాయన్నారు. ఇన్‌ఛార్జి సీఐ మోహన్ మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం చట్టరీత్యా నేరమని తెలిపారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ఉపయోగించాలన్నారు. సంస్థ ఆధ్వర్యంలో హెల్మెట్లను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు కిషోర్‌కుమార్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, ప్రకాష్, సంయు గ్లాస్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# రోడ్లు, డ్రైనేజి పనులను పున:ప్రారంభించాలి

**వేంపల్లె, జులై 29, ప్రభాతవార్త :**



గత ప్రభుత్వంలో ప్రారంభమై అర్ధాంతరంగా నిలిచిపోయిన రోడ్లు, అండర్ డ్రైనేజి పనులను రాష్ట్ర ప్రభుత్వం పున:ప్రారంభించాలని కాంగ్రెస్ సీనియర్ నేత డాక్టర్ ఎన్.తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం కాంగ్రెస్, ఆప్, సీపీఐ నాయకులతో కలిసి వేంపల్లె పట్టణంలోని కడప-పులివెందుల ప్రధాన రోడ్లు, డ్రైనేజి వ్యవస్థను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ రూ. 47.08కోట్ల వ్యయంతో దాదాపు 3.8కిలోమీటర్ల మేర గత ఏడాది జూన్ మాసంలో రోడ్ల విస్తరణ, ఆధునికీకరణ, అండర్ డ్రైనేజి పనులు ప్రారంభం కాగా రూ.8.49కోట్ల మేర పనులు జరిగాయన్నారు. చేసిన పనులకు బిల్లులు రాక కాంట్రాక్టరు పనులు నిలిపివేశారన్నారు. రాయచోటి రోడ్డుకు రూ.1.35కోట్ల వ్యయంతో పనులు మంజూరయ్యాయని, అందుకు రూ.27లక్షల మేర పనులు జరిగాయన్నారు. బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈ పనులు పూర్తి కాక పోవడంతో విద్యార్థులు, వాహనదారులు, ప్రజలు ఇలా అన్నివర్గాల వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మాజీ సీఎం ఐవెస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రాతినిథ్యం వహిస్తున్న నియోజకవర్గం అని తెదేపా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయవద్దని, ప్రజలు పడుతున్న ఇబ్బందులపై దృష్టి పెట్టాలని తులసిరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ధ్రువకుమార్‌రెడ్డి, సుబ్రహ్మణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, అమర్, ఉత్తన్న, సుబ్బరాయుడు, రవి, నాగరాజు, వేమయ్య, వెంకటేష్, వినయ్, మదార్, మాస్, సీపీఐ బ్రహ్మం, ఆప్ రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# యూసీఐఎల్‌ను సందర్శించిన ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు

**పులివెందుల రూరల్, జులై 29, ప్రభాతవార్త :**



ఎం.తుమ్మలపల్లె సమీపంలోని యురేనియం ఖనిజం ప్రాసెసింగ్ యూనిట్‌ను ట్రిపుల్‌ఐటీ విద్యార్థులు సోమవారం సందర్శించారు. కెమికల్ ఇంజినీరింగ్ విద్యనభ్యసిస్తున్న 48మంది విద్యార్థులు సందర్శించారు. అటామిక్ ఎనర్జీ డిపార్ట్‌మెంట్ ఈ ఏడాదితో 70ఏళ్లు పూర్తి చేసుకుందని, ప్లాటినం జూబ్లీని గ్రాండ్‌గా జరుపుకోవడానికి యూసీఐఎల్ అనేక ఈవెంట్‌లు నిర్వహిస్తోందన్నారు. విద్యార్థులను సందర్శనకు అనుమతిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

# కార్మిక సంక్షేమ బోర్డును పునరుద్ధరించండి

**వేంపల్లె, జులై 29, ప్రభాతవార్త :**



భవన నిర్మాణ కార్మికులకు సంబంధించి సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు బల్లారపు రామాంజనేయులు కోరారు. పులివెందుల టీడీపీ కార్యాలయంలో సోమవారం అందుబాటులో ఉన్న నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి(బీటెక్ రవి)ని ఆయన కలిసి వినతిపత్రం సమర్పించారు. ఎన్నికలకు ముందు టీడీపీ అధికారంలోకి వచ్చాక భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం ఏర్పాటైన బోర్డును పునరుద్దరిస్తామని మేనిఫెస్టోలో సీఎం చంద్రబాబు, డిప్యూటి సీఎం పవన్‌లు హామీ ఇచ్చారన్నారు. ఈ విషయాన్ని వారి దృష్టికి తీసుకువెళ్లి తమ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తెలిపారు. స్పందించిన ఆయన వెంటనే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. బోర్డుకు సంబంధించి కార్మిక గుర్తింపు కార్డులు, దారిమళ్లిన నిధులు, పెండింగ్ క్లైయిమ్స్, తదితర సమస్యల పరిష్కారం కోసం గత ఐదేళ్లుగా పోరాట ఉద్యమాలు చేసినప్పటికీ గత ప్రభుత్వం స్పందించలేదన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, చల్లా బాలాజి, బుజ్జి, కిట్టయ్య, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి పల్లె దళితవాడలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు

**రామాపురం, జులై 29, ప్రభాతవార్త:**



మండలంలోని సరస్వతిపల్లె పంచాయతీలో ముమ్మరంగా పారిశుద్ధ్య పనులను చేపట్టినట్లు పంచాయతీ కార్యదర్శి సంజీవరెడ్డి తెలిపారు. ప్రస్తుత సీజన్‌లో వర్షాలు పడి మురుగునీరు డ్రైనేజీ కాలువలు నిండిపోయి రోడ్లపైకి రావడం గ్రామంలో పారిశుద్ధ్యం లోపించి అంటువ్యాధులు విష జ్వరాలు ప్రభలే అవకాశం ఉన్నందువల్ల పై అధికారుల ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఆరోగ్యంపై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# పింఛన్‌దారులు 1వతేది ఇంటివద్దనే ఉండాలి - ఎంపిడివో

**పెద్దమండ్యం జూలై 29 ప్రభాతవార్త**

ప్రభుత్వం పెంక్షన్‌ల పంపిణీని ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. 1వ తేదికల్లా వందశాతంపెంక్షన్లు సచివాలయ ఉద్యోగులచే పూర్తిచేయాలని సంకల్పించిందని ఎంపిడివో వెంకటరమణయ్య ఒకప్రటనలో తెలిపారు. కావున పె ంక్షన్‌దార్లు ఎక్కడున్నా ఒకటవతేదికి ఇంటికి చేరుకోవాలన్నారు. ఇంటివద్దనే వుండి 6గంటలకు పెంక్షన్ తీసుకోవాలని కోరారు. సచివాలయం ఉద్యోగులు తమ ఇంటి వద్దకే వచ్చి ఎన్టీఆర్ భరోసా పెంక్షన్లు అందిస్తారని తెలిపారు. వారికి సహకరించి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

# పెద్దమండ్యం మండలం అంటే అధికారులకు దడ...

**పెద్దమండ్యం జూలై 29 ప్రభాతవార్త**

పెద్దమండ్యం మండలం అంటేనే అధికారులకుదడ పుడుతుంది. ఉద్యోగులు ఈమండలంలో విధులు నిర్వహించాలంటేనే వెనుకడుగు వేస్తారు. మనస్ఫూర్తిగా ఇక్కడికిరారు. ఇక్కడ అన్నీ సానుకూలంగా ఉన్నా ససేమిరా అంటారు. సంవత్సరాం కాకుండానే నలుగురు ఎస్ఐలు బదిలీ అయ్యి వెళ్ళిపోగా ఇంచార్జుల తోనే కాలం వెళ్ళదీస్తు ప్రజలకు సక్రమంగా సమస్యలు పరిష్కారం కావడంలేదని విమర్శలు వస్తున్నాయి. మండల అధికారులు కూడా మండలంలో పనిచేయడానికి మొగ్గుచూపడంలేదు. రెవెన్యూ అధికారులు వచ్చినా వెనువెంటనే బదిలిపై వెళ్ళిపోతారు. ఒకవేళ ఉన్నా పనులు చేయరు. సంవత్సరాల తరబడిప్రజలను తిప్పుకుంటూ మనకెందుకు వచ్చినతంటా అని ఎక్కడవేలుపెడితే మనకు ఏం హాని జరుగుతుందోనని భయం. గత ప్రభుత్వంలో స్థానికపాలకులు అధికారులవద్ద చేయకూడని పనులుచేపిచ్చడం. చేయకుంటే బెదిరించడం దీంతోమంచి ఉద్యోగులు కూడాబదిలీపై వెళ్ళిపోడం జరిగింది. ప్రభుత్వం మారింది. ప్రజాపాలన వచ్చింది, ఇకనైనా అధికారులు పెద్దమండ్యంకు రావాలని ప్రజలు కోరుతున్నారు. గతప్రభుత్వంలాగా దౌర్జన్యాలు, బెదరింపులు ఉండవని టిడిపి పార్టీ ముఖ్యమంత్రి చంద్రబాబు. ఉపముఖ్యమంత్రి పవన్‌కళా ్యణ్‌లు తమపార్టీ నాయకులుగాని, కార్యకర్తలుగాని నిబంధనలు ఉల్లంగిస్తే ఊరుకోమని చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే. కనుక అధికారుల తమ విధులను సక్రమంగా చట్టపరంగా చేస్తూ ప్రజలమన్ననలు పొందాలని ప్రజాసమస్యలు తీర్చాలని కోరుతున్నారు.

# సైబర్ క్రైమ్ పట్ల అవగాహన సదస్సు

**మైదుకూరు జులై 29, ప్రభాతవార్త :**



సైబర్ క్రైమ్ పట్ల అవగాహన కలిగి ఉండాలని మైదుకూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.నారాయణరెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి ఏదైన బ్యాంకులో 20రూపాయల ఇన్సూరెన్స్ చేయడం ద్వారా రెండు లక్షల ప్రమాధ భీమా అలాగే బ్యాంకులు కల్పిస్తున్న అనేక వసతుల గురించి వివరించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించు కోవాలని ముఖ్యంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఇలాంటి కార్యక్రమాలపైన అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ చేసుకోవడం వలన అనేక లాభాలు ఉన్నాయని తెలిపారు. అనంతరం బ్రహ్మాచారి మాట్లాడుతూ సైబర్ క్రైమ్ ఆర్థిక నేరాలు ఎలా జరుగుతున్నాయో వాటిపట్ల ఎంత జాగ్రత్తగా ఉండాలో వివరించారు. అనేక రకాలైన సైబర్ క్రైమ్ నేరాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పివి కృష్ణారెడ్డి, జంతుశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ సి.నరసింహారావు, వాణిజ్య శాస్త్ర అధ్యాపకులు చెన్న రాయుడు, కంప్యూటర్ సైన్సు అధ్యాపకులు శ్రీనివాసులు తదితర అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో ద్విచక్రవాహనం చోరీపై ఆగ్రహం

## అప్రమత్తంగా వుండాలని సెక్యూరీటి సిబ్బంది సూచన

**మదనపల్లెక్రైం, జూలై 29 ప్రభాతవార్త :**



మదనపల్లె సర్వజన భోదనాస్పత్రిలో సిబ్బంది ద్విచక్రవాహనం చోరీకి గురికావటంపై మెడికల్ సూపరింటెండెంట్ ఎంఎస్.రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం సెక్యూరీటి సిబ్బందితో చర్చించారు. ఈ సందర్భంగా సూపరింటెండెంట్ మాట్లాడుతూ సెక్యూరిటీ సిబ్బంది అప్రమత్తంగా వుండాలన్నారు. ప్రతి ఒక్కరూ వారివారి విధులను బాధ్యతగా నిర్వహించాలన్నారు. ఆస్పత్రిలో వున్న సిసికెమెరాల పనితీరును ఆరా తీశారు. ప్రస్థుతం వున్న 16 కెమెరాల్లో కేవలం 8మాత్రమే పనిచేస్తున్నట్లు తెలిసిందన్నారు. వెంటనే అన్ని కెమెరాలు మరమ్మత్తులు చేయించటంతో పాటు, అవసరమైన చోట మర్నిన్ని కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ద్విచక్రవాహనం చోరీకి సంబంధించి పోలీసులకు ఫిర్యాదు చేయటం జరిగిందన్నారు. అలాగే పోలీస్ ఔట్ పోస్ట్‌కు మరో ఇద్దరు సిబ్బంది అవసరమని గుర్తించామని, దీనిపై డిఎస్‌పి వినతిపత్రం అందజేయాలని కార్యాలయ సిబ్బందికి సూచించారు. ఆయన వెంట ఆర్ఎంఓ ప్రసాద్‌రాజు, నర్సింగ్ సూపరింటెండెంట్, సిబ్బంది పాల్గొన్నారు.

# సబ్ కలెక్టరేట్ ఘటనలో వాస్తవాలు నిగ్గు తేల్చండి

## మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, ఛైర్‌పర్సన్ మనూజా



**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :**

సబ్‌కలెక్టరేట్ అగ్ని ప్రమాద ఘటనపై పోలీస్ ఉన్నతాధికారులు వాస్తవాలు నిగ్గు తేల్చాలని మాజీ ఎమ్మెల్యే దేశాయ్ తిప్పా రెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజాలు తెలిపారు. సోమవారం సాయంత్రం ఏర్పా టు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సబ్‌కలెక్టరేట్‌లో అగ్నిప్రమా దం జరగడం దురదృష్టకరమన్నారు. సిఐడి ఈ ఘటనలో వాస్తవాలే ఏంటి అన్నది నిగ్గుతేల్చాలన్నారు. అగ్ని ప్రమాద ఘటనలో ఉన్నది లేనట్లు, లేనిది ఉన్నట్లు క్రియేట్ చేయవద్దన్నారు. ప్రభుత్వం భయపెట్టే పాలన సాగించాలని చేయడం భావ్యం కాదన్నారు. ఇప్పటికే అగ్నిప్రమాద ఘటనకు సంబంధించి వైసిపి నాయకులు టార్గెట్ చేసి బురద చల్లుతున్నారన్నారు. ప్రమాదంలో చోటు చేసుకొన్న వాస్తవాలు గుర్తించి తప్పు చేసిన వారిని శిక్షించండి అన్నారు. వైకాపా నాయకులే టార్గెట్‌గా విచారణ చేయడం భావ్యం కాదన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు జన్నే రాజేంద్రనాయుడు, గుండ్లూరు రఫి, ఆంజినేయులు, సురేంద్ర, మస్తాన్‌రెడ్డి, కౌన్సిలర్ బేబివెల్‌కం చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల కలయిక

**బద్వేలు అర్బన్, జూలై 29, ప్రభాతవార్త :**

ఎక్కడో పుట్టి.. ఎక్కడో పెరిగి ఇక్కడే కలిశాము అన్నరీతిలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం సోమవారం నిర్వహించారు. పట్టణంలోని బాబా విద్యామందిర్ పాఠశాలలో 1999-2000విద్యా సంవత్సరంలో పదవ తరగతి విద్యనభ్యసించిన నాటి విద్యార్థులు గెట్‌టు గెదర్ నిర్వహించారు. ఇందులో భాగంగా ముందుగా పాఠశాల అధినేత కీ.శే.బస్సెట్టి రామయ్య మృతికి కొంతసేపు మౌనం పాటించారు. అలాగే ఎంతో శ్రమకోర్చి వారి పనులు పక్కన పెట్టి అందరి వివరాలు సేకరించి అందరినీ పాఠశాల వద్దకు చేర్చిన లక్ష్మిప్రసన్న, మపబూబ్‌బాష, దద్దం నాగరాజు, లక్కినేని కీర్తిరాజాలతో పాటు పద్మావతిలకు కృతజ్ఞతలు తెలుపుకున్నారు. కృష్ణగౌతమి వ్యాఖ్యాతగా వ్యహరించిన ఈ కార్యక్రమానికి నాటి ఉపాధ్యాయులు శ్రీనివాసులు, సుధాకర్, చలపతి, వెంకటసుబ్బయ్య, నరసింహ, లక్ష్మిదేవి, ఓబుళమ్మలతో పాటు మరికొంతమందిని ఆప్యాయంగా ఆహ్వానించారు. ముఖ్య అతిథులుగా హాజరైన ఉపాధ్యాయులు మాట్లాడుతూ తాము ఎక్కడా ఉన్న మా వద్ద విద్యనభ్యసించిన విద్యార్థులు తమను విష్ చేస్తుంటారని ఎంతో మందికి విద్యనంచిన తమకు వారు గుర్తు లేకపోయినా ఫలానా స్థాయిలో ఉన్నామంటే తల్లిదండ్రుల తర్వాత తమకన్నా గొప్పగా ఆనందించే వ్యక్తులు మరొకరు ఉండరంటూ తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నామంటే ఆనాడు మీరు నేర్పిన విద్యాబుద్దులే కారణమని, గురువులకు తాము ఎంతో రుణపడిఉన్నామని చెప్పుకొచ్చారు. తాము పిలవగా తమకున్న పనులను వదిలేసి మాపై ప్రేమతో మమ్మల్ని ఆశీర్వదించేందుకు వచ్చిన గురువర్యులకు కృతజ్ఞతలు తెలుసుకున్నారు. విద్యార్థుల మరపురాని మధుర స్మృతులతో అక్కడ పండగవాతావరణం నెలకొంది. అనంతరం శాలువా,పూలమాల మరియు జ్ఞాపికలతో ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు.


## పేరు మార్పు

బూలా లక్ష్మిదేవి(పాతపేరు) కొడుకు బోలా శివక్రిష్ణ నివాసి డి.నెం.30/338, బీఆర్ కాలనీ, చలమారెడ్డిపల్లి, పాత కడప, కడప, వైఎస్ఆర్ జిల్లా - 516002, పాత పేరు మార్పు. నా తల్లి పేరు బూలా లక్ష్మిదేవి ముందుకు బోలా లక్ష్మిదేవిగా మార్చబడింది.

## డాక్యుమెంట్స్ పోయినవి

వై.యస్.ఆర్. కడప జిల్లా, బద్వేలు మున్సిపాలిటీ, బద్వేలు టౌన్, అశోక్ నగర్ నందు యుండే కీ.శే.రాజా వెంకటసుబ్బయ్య కుమారుడు రాజా సుబ్బారావు అయిన నేను నా తండ్రి గారి పేరు వున్న **(1)** ఒరిజినల్ రి.దస్తావేజు నెం.**58/1995**, తేది.**21.01.1995** బద్వేలు రెవిన్యూ గ్రామ పొలం స.నెం.**1207/ 1ఎ1** పైకి **0.02** సెంట్లు స్థలము బద్వేలు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడినవి. దస్తావేజు మరియు **(2)**ల ఒరిజినల్ రి.దస్తావేజు నెం.**59/1995**, తేది.**21.01. 1995** బద్వేలు రెవిన్యూ గ్రామ పొలం స.నెం.**1207/1ఎ1** పైకి **0.01 1/2** సెంట్లు స్థలము బద్వేలు సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన దస్తావేజులు **09.07. 2024**వవ తేదిన మా ఇంటి నుండి బద్వేలు నాలుగు రోడ్ల సెంటర్ కు జిరాక్సు కొరకు వచ్చుచుండగా మార్గమధ్య లో పోయినది. సదరు పై తెల్పిన రెండు ద స్తావేజులు ఎవరికైన దొరికినచోనా యొక్క సెల్ **9492359951** నెంబరుకు తెలుపగలరు.

## వందపడకల ప్రభుత్వాసుపత్రి నందు అవినీతికిపాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు వినతి

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్త:**
పీలేరు వంద పడకల ఆసుపత్రి నందు అవినీతికి పాల్పడిన పారిశుద్ధ్య కార్మికుల సూపర్‌వైజర్‌గా విధులు నిర్వహిస్తున్నటువంటి వారిని విధుల నుంచి తొలగించాలని అన్నమయ్య జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కారవేదిక కార్యక్రమంలో బాస్ నాయకులు జిల్లా కలెక్టర్ శ్రీధర్‌గారికి వినతిపత్రం అందజేసి ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుపై స్పందించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్‌గారు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డేవిడ్‌కుమార్‌ని పిలిచి పీలేరులో ప్రభుత్వాసుపత్రిలో సూపర్‌వైజర్ అతనికి సహకరిస్తున్న అధికారులపై సమగ్ర విచారణ జరిపి నాకు నివేదిక ఇవ్వాలని కలెక్టర్ ఆదేశించడమైందని బాస్ జిల్లా కోకన్వీనర్ పాలకుంట శ్రీనివాసులు మీడియాకి తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో అధికారికంగా 13 మంది కార్మికులు ఉన్న సుమారు 8 సంవత్సరాలుగా 12 మంది పారిశుద్ధ్య కార్మికులతోనే పనిభారం మోపి వారిచే పనులు చేయిస్తూ శ్రమను కష్టాన్ని దోచుకుని దోపిడీకి పాల్పడుతున్న శ్రీచైతన్య పారిశుద్ధ్య కార్మికుల ఏజెన్సీ నందు కూడా పారిశుద్ధ్య కార్మికురాలుగా బోగస్ పేర్లతో హాజరు పట్టికలో రాసి వారు విధులు నిర్వహించకపోయినా నిర్వహించినట్లు చూపి వేతనం దండుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బాస్ నాయకులు ప్రభుత్వాసుపత్రి పర్యవేక్షణ అధికారి డాక్టర్ చంద్రశేఖర్ దష్టికి పలుమార్లు తీసుకెళ్లినా ఆయన స్పందించకపోవడంతో ఫిర్యాదు రూపంలో కూడా వినతిపత్రం సమర్పించడం జరిగిందన్నారు. అవినీతికి పాల్పడి దోచుకున్న సొమ్మును తిరిగి చెల్లించేలా చర్యలు చేపట్టాలని తెలుపగా అతనిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంపై ఆసుపత్రి పర్యవేక్షణ అధికారి నిర్లక్ష్య వైఖరి ప్రస్ఫుటంగా తేటతెల్లమవుతున్నది. అవినీతికి పాల్పడింది వాస్తమేనని ఇదంతా పీలేరు మెడికల్ ఆఫీసర్ పూర్వపు మెడికల్ ఆఫీసర్ ప్రస్తుత జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డేవిడ్‌కుమార్‌కి తెలిసే తప్పు చేశానని బహిరంగంగా పారిశుద్ధ్య



కార్మికుల సూపర్‌వైజర్ చెబుతున్న అతనిపై పీలేరుప్రభుత్వాసుపత్రి పర్యవేక్షణాధికారి శాఖ పరమైన చర్యలు తీసుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం చూస్తుంటే ఈవ్యవహారమంతా డాక్టర్ చంద్రశేఖర్ కి తెలిసే జరిగిందని స్పష్టంగా అర్థమవుతుందని కావున అవినీతికి పాల్పడిన పారిశుద్ధ్య కార్మికుల సూపర్ వైజర్‌ని అతనికి వత్తాసు పలుకుతున్న ఆసుపత్రి పర్యవేక్షణ అధికారిపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలని అలాగే అవినీతికి పాల్పడిన పారిశుద్ధ్య కార్మికులు సూపర్‌వైజర్‌ను విధుల నుంచి తొలగించి దోచుకున్న సొమ్మును తిరిగి చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరేట్ కార్యాలయం ముందు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కలెక్టర్ వారికి ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ ఫిర్యాదు చేసిన వారిలో ముల్లంగి కష్ణయ్య, చౌడప్ప, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

### నూతన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే

## మంచి దిగుబడి సాధించవచ్చు

**రామాపురం, జులై 29, ప్రభాతవార్త:**
కొత్త రకాలు నూతన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మంచి దిగుబడి పెంపొందించుకోవచ్చని సహాయ సంచాలకులు డా.సుమతి అన్నారు. మండలంలోని గోపగుడిపల్లె గ్రామానికి చెందిన రైతు శ్రీనివాసులు పొలంలో సోమవారం కేవీకే ఊటుకూరు కడప వారి ఆధ్వర్యంలో జాతీయ ఆహార భద్రత మిషన్‌లో భాగంగా వేరుశనగలు సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శనలను సహాయ పరిశోధన సంచాలకులు డా.వి.సుమతి ఆధ్వర్యంలో సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మా



ట్లాడుతూ కొత్త రకాలు నూతన వ్యవసాయ పద్ధతులు పాటిస్తే మంచి దిగఉబడి పెంపొందించాలనేదే సామూహిక ప్రథమ శ్రేణి క్షేత్ర ప్రదర్శన ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే రైతు ఉత్పత్తి దారుని సంస్థల ద్వారా విక్రయం చేపట్టడం వలన రైతులకు అధిక ధర లభిస్తుందన్నారు. రైతులు పండి పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలను వివరించారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తమ సేవలను వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరయ్య, డా.విశ్వనాథ్, డా.వి.శిల్పకళా, డా.కె.సాయి మహేశ్వరి, శ్రీకాంత్, నాగమణి, రైతులు పాల్గొన్నారు.

## పజల సమస్యలు తెలుసుకున్న సబ్ కలెక్టర్ నిదియాదేవి

**రాజంపేట అర్బన్, జూలై 29, ప్రభాతవార్త:**
రాజంపేట సబ్ కలెక్టర్ నిదియా దేవి మొదటి సారి బాధ్యతలు స్వీకరించిన తర్వాత సోమవారం ప్రజావాణిని నిర్వహించారు. ప్రజా సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. సభా భవనంలో పలువురు తమ సమస్యలు పరిష్కారం కోసం సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. రాజంపేటలో భవణ నిర్మాణ కార్మికులు వెంటనే ఇసుక క్వారీ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. పెనగలూరు, ఓబులవారిప



ల్లె, రైల్వేకోడూరు మండలాల్లో భూ అక్రమాలు జరిగాయని వాటిని పరిష్కరించాలని సీపీఐ నాయకులు పందుగాయల మణి విజ్ఞప్తి చేశారు. రాజంపేటలో హాస్టల్ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

## ఈడిగపాలెంలో సుబ్రహ్మణ్య స్వామి కళ్యాణోత్సవం

**రాజంపేట అర్బన్, జూలై 29, ప్రభాతవార్త:**
రాజంపేట పట్టణం ఈడిగపాలెంలో వెలసిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఈనెల 30వ తేది మంగళవారం ఆడికృత్తిక వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త మలిశెట్టి అనసూయమ్మ తెలిపారు. తెల్లవారుజామున 4:30గంటలకు మూలవిరాట్లకు భక్తుల చేతుల మీదుగా పంచామృతాభిషేకం ఉంటుందన్నారు. ఉదయం 9గంటలకు ఒకే వేదికపై శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ మహాగణపతి, శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఉంటుందన్నారు. 11:30 గంటలకు శ్రీ మ



హాగణపతి హోమం, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి శాంతి హోమం, శ్రీ మహాకాలసర్పదోష నివారణ హోమం జరుగుతాయన్నారు. మధ్యాహ్నం 12:30గంటలకు భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. ఎలాంటి రుసుము లేకుండా ప్రతి ఒక్కరూ పాల్గొనవచ్చు అన్నారు. కళ్యాణోత్సవంలో పాల్గొన్న భక్తులకు ఆలయము తరపున కళ్యాణోత్సవ పూజలో ఉంచిన శ్రీ వరసిద్ధి వినాయక స్వామి, శ్రీ బాల సుబ్రహ్మణ్యేశ్వర స్వామి డాలర్‌తో పాటు పసుపు, కుంకుమ, వసుపుదారము, గాజులు, తీర్ధ ప్రసాదములు చేయబడతాయన్నారు. కనుక భక్తులు కళ్యాణోత్సవములో విరివిగా పాల్గొని స్వామి వార్లకృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. వివరాలకు 98485 33634 అనే నంబర్‌కు సంప్రదించాలని అన్నారు. ఆలయంలో ప్రతి మంగళవారం ఉదయం 6గంటలకు భక్తుల చేతులమీదుగా మూలవిరాట్లకు పంచామృతాభిషేకం ఉంటుందన్నారు.

## పక్కనే నది ఉన్నా... ఇసుక లేక కార్మికులకు పస్తులా?

### ధర్నాలో భవణ నిర్మాణ కార్మికుల ఆవేదన... క్వారీ ఏర్పాటుకాకపోతే ఉద్యమం



**రాజంపేట అర్బన్, జూలై 29, ప్రభాతవార్త:**
రాజంపేటలో వేలాది మంది కార్మికులు ఇసుక లేక పస్తులతో అల్లాడుతున్నారని, పక్కనే నది ఉన్న ఇదేమి దుస్థితి అని భవణ నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఒక వైపు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక అమలు చేస్తున్నామని ప్రకటించిందని, రాజంపేటలో రెండు కిలోమీటర్ల దూరంలో ఇసుక ఉన్నా అధికారికంగా క్వారీ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భవణనిర్మాణ కార్మిక సంఘంజిల్లా నేత గాలి చంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఏర్పాటై రెండు నెలలు కావస్తున్న ఇంతవరకు క్వారీ ఏర్పాటుచేయకపోవడం వల్ల నిర్మాణం పనులు నిలిచిపోవడంతో కూలీలకు పనులు లేక అల్లాడుతున్నారని అన్నారు. వెంటనే ఇసుక క్వారీ ప్రజలకు ఇసుకను అందుబాటులోకి తీసుకురావాలని భవణనిర్మాణ కార్మికులు సబ్ కలెక్టర్ నిదియాదేవిని కలిసి వినతిపత్రం అందజేశారు. పలుమార్లు జిల్లా కలెక్టర్ దృష్టికి, రాజంపేట ఆర్‌డీఓకు కూడ వినతిపత్రం అందజేసినా ఫలితం కనిపించలేదని నూతనంగా వచ్చిన కలెక్టర్ ఈ విశయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని హామి ఇచ్చారన్నారు. అలాగే ఇక్కడికి వచ్చిన టిడిపి ఇన్చార్జి బాలసుబ్రమణ్యం దృష్టికి ఈ విశయాన్ని తీసుకెళ్లడం జరిగింది. ఆయన స్పందించి కలెక్టర్ గారితో మాట్లాడి మీకు న్యాయం చేస్తా అని హామీ కూడ ఇచ్చారు. వారం రోజుల్లో ఇక్కడ ఇసుక రీచ్‌ను ఏర్పాటుచేయకపోతే కార్యాచరణ రూపొందించి పోరాటం ఉధృతం చేస్తామని జిల్లా అధ్యక్షుడు గాలి చంద్ర తెలిపారు. భవణ యజమారులు, అలాగే ట్రాక్టర్ యజమానులు ఈ కార్యక్రమంలో ఎంఎస్ రాయుడు, టౌన్ కార్యదర్శి సికిందర్, పి.సుబ్రమణ్యం, నరసింహా, రమణ, బ్రహ్మయ్య, వెంకప్ప, మొహ్మద్ హుస్సేన్, పరమేషు, నన్నే సాహెబ్, సోంశేఖర్, తిప్పన్న, వెంకటరమణ, ముజఫర్ అహ్మద్ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి.. ప్రమాదాలను నివారించండి

**కడప లీగల్, జులై 29, ప్రభాతవార్త:**
హెల్మెట్ ధరించి ప్రమాదాలను నివారించాలని మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కడప నగరంలోని శ్రీహరి డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెల్మెట్ ధరించి సురక్షితంగా ప్రయాణించాలన్నారు. హెల్మెట్ వల్ల కలిగే ప్రయోజనాలు వివరించారు. హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడిపితే రూ.వెయ్యి జరిమానా విధించడం జరుగుతుందన్నారు. ప్రవీణ్‌కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు.

## డిసెంబరు 24లోగా ఇంటి నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు పొందాలి

**రాయచోటి, జులై 29, ప్రభాతవార్త:**
మండల ప్రజా పరిషత్ అధ్యక్షతన ఎంపీడీవో సభాభవనంలో మండల సమావేశం సోమవారం జరిగింది. హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ హౌసింగ్ లబ్ధిదారులు డిసెంబరు 24 లోగా తమ ఇళ్లు పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. అలా పూర్తి కాని లబ్ధిదారులకు ఈ స్కీం ప్రభుత్వం కోజ్ చేసి ఏప్రిల్ 25లో కొత్త స్కీంను ప్రారంభిస్తారని కావునా లబ్ధిదారులు డిసెంబరు-24లోగా పూర్తి చేసుకోవాలన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన శ్రీ ఎల్లమ్మ అమ్మవారి ఆలయం

**కలికిరి, జులై 29, ప్రభాతవార్త:**
కలికిరి మండల కేంద్రంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ ఎల్లమ్మ అమ్మ వారి ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. గ్రామదేవత శ్రీ ఎల్లమ్మ వారి జాతర కలికిరి మండల కేంద్రంలో ఆలయ ధర్మకర్తలు రెడ్డివారి అశోక్‌కుమార్‌రెడ్డి, కీ.శే.కలికిరి సర్పంచ్ రెడ్డి వారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తనయు



డు రెడ్డివారి యోగేశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో శ్రీ ఎల్లమ్మ దేవత అమ్మవారి జాతర విజయవంతంగా నిర్వహించడం జరుగుతోంది. జాతర 3వ రోజు సందర్భంగా అమ్మవారి సర్వదర్శనం ఏర్పాటు చేశారు. దీంతో అన్నమయ్య జిల్లా ఉమ్మడిచిత్తూరు జిల్లాల నుంచి అదే విధంగా అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అమ్మవారిని పుష్ప పల్లకిలో ఉంచి పుర వీధుల్లో ఊరేగించడంతో భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. మండల కేంద్రంలోని కలికిరి పంచాయతీలో శ్రీ ఎల్లమ్మ వారి జాతర జరుగుతుండడంతో కలికిరి పంచాయతీ ఈవో గురుమోహన్ ప్రత్యేక శ్రద్ధ వహించి తన సిబ్బందితో పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతో పాటు భక్తులకు ఇబ్బందులు కలగకుండా మంచినీటి సౌకర్యం కలికిరి ఉప సర్పంచ్ ఎల్లప్ప ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు చేశారు. దీంతో అమ్మవారి దర్శనానికి వచ్చిన భక్తులుఅమ్మవారిని ప్రశాంత వాతావరణంలో దర్శించుకొని సంతోషంగా పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో జరుగుతున్న జాతరలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా గతంలో ఎన్నడూ లేని విధంగా కలికిరి సీఐ ఆర్.మోహన్ ఉన్నతాధికారుల ఆదేశాల పర్యవేక్షణలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దీంతో ఎలాంటి చిన్న ఘటనలకు తావులేకుండా భక్తులు ప్రశాంత వాతవరణంలో దర్శించుకున్నారు. గతంలో జాతర అంటే ఏదో ఒక సంఘటన జరగడం, కొన్ని సందర్భాల్లో హత్యలు జరిగిన సంఘటనలు కూడా జరిగాయి.తద్వారా సీఐ ముందస్తు చర్యలలో భాగంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పీలేరు నియోజకవర్గం ఎమ్మెల్యే నల్లారి కిశోర్ కుమార్‌రెడ్డి, తన సతీమని నల్లారి తనూజారెడ్డితో కలిసి కుటుంబ సమేతంగా అమ్మవారికి పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు. కలికిరి ఎంపీడీవో రామకృష్ణ, ఈవోఆర్డీ పరశురాం, సూపరింటెండెంట్ హేమనారాయణ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది శ్రీ ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి జాతర ప్రశాంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచి హెడ్ కానిస్టేబుల్ రాధాకృష్ణ, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సబ్‌కలెక్టరేట్‌లో పథకం ప్రకారమే రికార్డులు దగ్ధం

### ఆగస్టు 4న భూ బాధితులతో సమావేశం - సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ

**మదనపల్లె, జులై 29 ప్రభాతవార్త :**
సబ్‌కలెక్టరేట్‌లో పథకం ప్రకారమే రికార్డులు దగ్ధం చేశారని సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ వెల్లడించారు. సోమవారం ఆయన మదనపల్లె సబ్‌కలెక్టరేట్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 22-ఎ రికార్డుల్లో జరిగిన అవకతవకల వల్లే రెవెన్యూ రికార్డు, భూ కబ్జాదారులు కలిసి ప్రభుత్వ రికార్డులను పథకం ప్రకారమే తగలబెట్టారన్నారు. 35-2023



యాక్టు రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయకుండా అప్పటి అధికార పార్టీ నాయకులు, వారి అనుచరులు కలిసి పేద ప్రజల దగ్గర బలవంతంగా డికేటి భూములు లాక్కొని కబ్జాదారుల పేరున రిజిస్ట్రేషన్ చేసుకొన్నారన్నారు. ప్రభుత్వం మారడంతో వారి మోసాలు, అరాచకాలు బయటపడుతాయని రెవెన్యూ అధికారులు, భూకబ్జాదారులు కలసి సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రికార్డులను ఉద్దేశపూర్వకంగా తగలపెట్టారన్నారు. గతంలో తెలంగాణ కూడా ట్యూరిజం కార్యాలయంలో రికార్డులు తగలపెట్టారని గుర్తు చేశారు. మదనపల్లె ఘటనలో తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. ప్రభుత్వాలు మారినా కాంట్రాక్టులు మారకపోవడంతో పేదలకు అన్యాయం జరుగుతోందన్నారు. గత ప్రభుత్వ బాధితులకు సిపిఐ అండగా నిలబడి పోరాటాలు చేస్తొందన్నారు. ఆగస్టు 4న బాధితులతో సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. సమస్యలు ఎదుర్కొంటున్న ప్రజలందరూ సిపిఐ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి హాజరు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు ఈశ్వరయ్య, రామానాయుడు, శివారెడ్డి, సమితి సభ్యులు విశ్వనాథ్, కాంగ్రెస్ నియోజకవర్గనాయకులు రెడ్డిసాహెబ్, అన్నమయ్యజిల్లా కార్యదర్శి పిఎల్.నరసింహులు, నాయకులు మహేష్, క్రిష్ణప్ప, సాంబ, మనోహర్‌రెడ్డి, నియోజకవర్గకార్యదర్శి కె.మురళి, మాదవ్, సూరి తదితరులు పాల్గొన్నారు.

## మాచనూరు ఆధ్వర్యంలో అతిథి బోజన ఏర్పాట్లు

**మైదుకూరు జులై 29, ప్రభాతవార్త :**
మైదుకూరు పురపాలక పరిధిలోని బాలశివ పాఠశాలలో సోమవారం మధ్యాహ్నం బిజెపి ఇంచార్జి మాచనూరు సుబ్బరాయుడు ఆధ్వర్యంలో పాఠశాల పిల్లలకు అతిధి భోజనం ఏర్పాటు చేశారు. దాదాపు 100 మంది పిల్లలు భోజనం చేయడం జరిగింది, పాఠశాలలో పిల్లలకు పుష్టికరమైన భోజనం అందించినందుకు పిల్లలు మాచనూరు సుబ్బరాయునికి ధన్యవాదాలు తెలియజేశారు.

## శ్రీనిధి ద్వారా రూ.6.15 కోట్లు రుణాలు పంపిణీ

**తంబళ్లపల్లె, జులై 29, ప్రభాతవార్త:**
తంబళ్లపల్లె నియోజకవర్గంలోని 3 మండలాల మహిళా సంఘ సభ్యులకు శ్రీనిధి ద్వారా రూ.6.15కోట్లు రుణాలు పంపిణీ చేసినట్లు శ్రీనిధి మేనేజర్ అమరావతి తెలిపారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో వెలుగు ఏపీఎం గంగాధర్ ఆధ్వర్యంలో శ్రీనిధి రుణాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మేనేజర్ మాట్లాడుతూ శ్రీనిధి ద్వారా తంబళ్ల పల్లె మండలానికి 1.20 కోట్లు మంజూరైందని ములకలచెరువు, పెద్దమండెం తదితర మండలాలకు కలిపి రూ.6.15 కోట్లు రుణాలు మంజూరయ్యాయన్నారు. రుణాలు తీసుకున్న సంఘ సభ్యులు సద్వినియోగం చేసుకొని సకాలంలో రుణాలు చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీసీలు ఆదిలక్ష్మి, అంశీరాబేగం, భద్రయ్య, సంఘ మిత్రలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## మంత్రి సహకారంతో..రూ.1.26 కోట్లతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

**రాయచోటి, జులై 29, ప్రభాతవార్త:**
సంబేపల్లి మండలంలో రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సహకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు సంబేపల్లి మాజీ సర్పంచ్ నాగేశ్వర్ నాయుడు తెలిపారు. ఇందులో భాగంగా పాలెం గడ్డ రోడ్డు నుంచి నల్లంగమ్మ దేవస్థానం వరకు రూ.1.26 కోట్లతో పంచాయతీరాజ్ నిధుల కింద సీసీ రోడ్డు పనులను వేద పండితులతో పూజలు చేసి సోమవారం ప్రారంభించారు. రాష్ట్ర మంత్రి



మంత్రివర్యులు రాంప్రసాద్‌రెడ్డి సహాయ సహకారాలతో మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను రాబోయే ఐదు సంవత్సరాలలో చేపట్టి మండలాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కొండారెడ్డి, గ్రామ సర్వేయర్ రెడ్డిశేఖర్, టీడీపీ నాయకులు మట్టి వేణుగోపాల్ నాయుడు, రెడ్డయ్య, పోలు సురేంద్ర నాయుడు, సుండుపల్లె రెడ్డయ్య సచివాలయ అసిస్టెంట్ ఇంజినీర్లు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

**రామాపురం, జులై 29, ప్రభాతవార్త:**
రాచపల్లి పంచాయతీ గంగనేరులో గత కొంత కాలంగా తాగునీటి సమస్యతో గ్రామస్థులు ఇబ్బంది పడుతుండడంతో గ్రామస్థులు ఈ విషయాన్ని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే ఆయన స్పందించి మంత్రి ప్రత్యేక నిధులతో ఆ గ్రామానికి సోమవారం బోరు వేయించడం జరిగింది. మంత్రి రాంప్రసాద్‌రెడ్డి సోదరులు నియోజకవర్గ తెదేపా నాయకుడు, డా.మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి



మండల పర్యటనలో భాగంగా గంగనేరులో తాగునీటి కోసం ఏర్పాటు చేసిన బోరు వద్ద కొబ్బరికాయ కొట్టి బోరును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి విడత నీటి సమస్య అధికంగా ఉన్న గ్రామాలను గుర్తించి ఆ గ్రామాలకు మంత్రి చొరవతో నియోజకవర్గ వ్యాప్తంగా బోర్లు వేయించి నీటి ఎద్దడిని పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భవనానికి స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌కు వినతి

**పీలేరు, జూలై 29 ప్రభాతవార్త:**
అన్నమయ్య జిల్లా రాయచోటి కేంద్రంగా జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు జిల్లా పరిపాలనాధికారి చామంచుల శ్రీధర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈసందర్భంగా మాలమహానాడు నాయకులు మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా నందు కొన్ని సంవత్సరాలుగా ప్రపంచ



మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ భవన నిర్మాణం కోసం స్థలం కేటాయించాలని ప్రజా ప్రతినిధులకు జిల్లా స్థాయి, మండల స్థాయి అధికారులకు పలుమార్లు వినతిపత్రాలను సమర్పించడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో వినతిప్రతాల మేరకు ఇదివరలో భవన నిర్మాణం కోసం అనువులేని చోట స్థలాన్ని కేటాయించారు. అయితే మండలంలో ప్రభుత్వ భూముల ఆక్రమణలో భాగంగా గూడరేవుపల్లె పంచాయతీ రెవెన్యూ లెక్క దాఖలా సర్వేనెంబరు 200-3లో విస్తీర్ణం 0.53 సెంట్లు అనాదీన భూమి కలదు. కావున అంబేద్కర్ భవన నిర్మాణంకు స్థలం మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు ధరణ్‌కుమార్, సుభాష్, జెట్టి మల్లికార్జున, లోకనాదం, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పోష్ యాక్ట్ 2013 చట్టం పైన అవగాహన సదస్సు

**మైదుకూరు జులై 29, ప్రభాతవార్త :**
మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టం- 2013 పైన ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని ఎంపిడివో ఫజుల్ రహిమాన్ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పనిచేసే ప్రదేశంలో మహిళలకు లైంగిక వేదింపుల నుండి సురక్షిత వాతావరణం కల్పించాలని దానికి యజమాన్యం పూర్తి భాధ్యత వహించాలని ఎంపిడివో తెలియ జేశారు. ఈ పోష్ యాక్ట్ 2013 చట్టాన్ని భారత



ప్రభుత్వం 2013 ఏప్రిల్ 23వ తేదిన ప్రవేశ పెట్టడం జరిగిందని, మహిళ ఇంటి నుండి బయటకు వెళ్ళి ఏ ప్రాంతంలో పనిచేస్తుందో ఆ ప్రదేశం అంతా కూడా ఆ చట్ట పరిధిలోనికి వస్తుందని తెలియజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, నర్సింగ్ హోమ్‌లు,ట్రైనింగ్ సెంటర్లు, ఎన్జీవోలు, ట్రస్టులు, కార్పోరేట్ సంస్థలు, భవన నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలు, ఇండస్ట్రియల్ ప్రాంతాలు ఈ విధంగా ఎక్కడ పని చేస్తున్నా కూడా ఈ చట్ట పరిధిలోనికి వస్తాయని తెలియ జేశారు. సిడిపివో శ్రీదేవి మాట్లాడుతూ మాటల ద్వారా, సైగల ద్వారా గానీ,పోర్న్ వీడియోల ద్వారా గాని మహిళలను వేధించి నట్లైతే ఇవన్ని కూడా లైంగిక వేధింపుల క్రిందికి వస్తాయని తెలిపారు. ఇలాంటి వేధింపులను పిర్యాదు చేయడానికి ప్రతి కార్యాలయంలో ఇంటర్నల్ పిర్యాదు కమిటీని ఏర్పాటు చేయాలని వీరి ద్వారా మహిళలు న్యాయం పొందవచ్చునని తెలిపారు. సిడిపివో మాట్లాడుతూ అసంఘటిత రంగాలలో పనిచేసే మహిళలు మండలస్థాయిలో తహసిల్దార్, మునిసిపల్ స్థాయిలో మునిపిపల్ కమీషనర్‌లు నోడల్ ఆఫీసర్లుగా పనిచేస్తారన్నారు. ఆ స్థాయిలో పిర్యాదు చేయవచ్చునని తెలియ జేశారు. ఈ విధంగా మహిళల పట్ల వేదింపులకు గురి చేసినట్లు ఐతే భారతీయ న్యాయ సంహిత చట్టం సెక్షన్ 354 ప్రకారం శిక్షకు గురవుతారని సిడిపిఓ శ్రీదేవి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా పోలీసులు, సచివాలయ సిబ్బంది, ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రశాంతి, గవర్నమెంటు డాక్టర్, గాయత్రి సచివాలయ సిబ్బంది మరియు ఇతర మండలాల అధికారులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన ఎంపిడిఓ

**ములకలచెరువు, జులై 29 ప్రభాతవార్త :**
మండలంలోని ఆదర్శ పాఠశాలలో కేంద్రం ఆదేశాలతో చేపట్టిన శుభదిన్ భోజన్ అన్న కార్యక్రమాన్ని సోమవారం ఎంపిడిఓ పోలప్ప తనిఖీ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు శిక్ష సప్తహాకార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా శుభదిన్ భోజన్ కార్యక్రమానికి దాతలు



కవిత(ప్రిన్సిపాల్) అనిత, అశ్వినిలు భోజనం ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సాయంతో విద్యార్థులకు ఏర్పాటు చేసిన భోజనం అద్భుతంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఎంచుకొని చదవాలన్నారను. అనంతరం ఎంపిడిఓ పోలప్ప విద్యార్థులతో కలసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి మోహన్ ప్రతాప్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బాధ్యతగా ఫించన్లు పంపిణీ చేపట్టాలి : ఎంపిడిఓ

**ములకలచెరువు, జులై 29 ప్రభాతవార్త :**
ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న ఫించన్లును 1వతేది వందశాతం పించన్లు పంపిణీ సచివాలయ ఉద్యోగులచే పూర్తి చేయాలని ఎంపిడిఓ పోలప్ప తెలిపారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయం సిబ్బందితో సమావేశం నిర్వహించారు. 1వతేదిన ఉదయం 6గంటలకు ఇంటివద్దకే సచివాలయ ఉద్యోగులు వచ్చి పంచన్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఎన్‌టిఆర్ భరోసా పెన్షన్లను సచివాలయ ఉద్యోగులకు సహకరించి పించన్లు పొందాలని సూచించారు. ఈ సమావేశంలో ఈఓఆర్‌డి మోహన్‌ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

